విలేఖరులు కావలెను

రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.

(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)

పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 270 బుధవారం 6 నవంబర్ 2024 చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 270 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 6 WEDNESDAY NOVEMBER 2024 PAGES : 8 Rs :2-00

ఆంధ్రప్రదేశ్ మొదటి రెండు స్థానాల్లో ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి విశేషంగా కృషి చేస్తున్నారు: కొలుసు పార్థసారథి

- అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది...
- సూర్యలంక బీచ్ పర్యాటక కేంద్రంగా మారనుంది...
- బాపట్ల జిల్లాలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తాం....

రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 05: అన్ని రంగాలలో జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి పట్టాలపై బాపట్ల పయనిస్తుందని జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఆయన తొలిసారి బాపట్లకు రావడంతో అధికారులు, ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. ఈ సమావేశంలో జిల్లా అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు సుదీర్ఘంగా చర్చిం చారు. అనంతరం డి ఆర్ సి సమావేశంలో చర్చిం చిన అంశాలపై జిల్లా ఇన్చార్జి మంత్రి పార్థసారథి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజాస్వా మ్యంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, స్వర్ణాంధ్ర దిశగా రాష్ట్రం అభివృద్ధిలో పయనిస్తుం దన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి రెండు స్థానాల్లో ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. సీఎం ఆశయాలు, ఆలోచనలకు తగినట్టుగా మనం పని చేస్తే బాపట్ల జిల్లా అభివృద్ధి దిశగా పయని స్తుందన్నారు. బాపట్ల జిల్లాకు 95 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉందని, పర్యాటకంగా వివిధ ప్రాజెక్టులతో అభివృద్ధి చేయగలిగితే అన్ని రంగాలలో రాణించ గలమన్నారు. గోవాలో ఏమీ లేకపోయినప్పటికీ పర్యాటక ప్రాంతంగా ప్రాచుర్యం పొందిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ.. సూర్యలంక బీచ్ పర్యాటక కేంద్రంగా మారనుందన్నారు. బీచ్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి నివేదిస్తే తక్షణమే అమలులోకి తెస్తామన్నారు. ముఖ్యంగా సర్వీస్ సెక్టార్ లోనే యువతకు అత్యధికంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. జల వనరులు అందుబాటులో ఉన్న బాపట్లలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వ నూతన విధానాలు తోడైతే పారిశ్రామిక రంగం అభివృద్ధి జరుగుతుందన్నారు. బాపట్ల జిల్లాలోని ఆయా శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తామన్నారు. జిల్లా అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు.

2వ పేజీలో

కులగణన సదస్సు.. హైదరాబాద్ చేరుకున్న రాహుల్ గాంధీ

హైదరాబాద్: తెలంగాణ పీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కులగణన సదస్సుకు హాజరయ్యేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చారు. బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. విమానా శ్రయం నుంచి రాహుల్ గాంధీ.. బోయిన్‌పల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్‌కు వెళ్లనున్నారు. మేధావులు, బీసీ సంఘాల ప్రతినిధులతో ముఖాముఖి మాట్లాడనున్నారు. కులగణనపై వారి అభిప్రాయాలను రాహుల్ అడిగి తెలుసుకోనున్నారు. కులగణన ద్వారా జరిగే లాభాలను వారికి వివరించనున్నారు.

వైకాపా నేతలు ఇంకా అధికారంలో ఉన్నామనుకుంటున్నారు: పవన్ కల్యాణ్

మాచవరం: ప్రజల ఆస్తులు లాక్కొని.. తమ సొంత ఆస్తిలా భావించి జగన్ కుటుంబ సభ్యులు కొట్లాడుకుంటున్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విమర్శించారు.వైకాపా నాయకులు ఇంకా అధికారంలో ఉన్నామని భావిస్తున్నారని, ఎవరైనా ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరం, చెన్నాయపాలెంలోని సరస్వతి పవర్ భూములను పవన్ పరిశీలించారు. ఆయన వెంట ఎమ్మెల్యే యరపతినేని, కలెక్టర్, అటవీ, రెవెన్యూ అధికారులు ఉన్నారు. భూములకు సంబంధించిన వివరాలను అధికారులు పవన్‌కు వివరించారు. భూములను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. " సరస్వతీ పవర్ ప్లాంట్ కోసం గత ముఖ్యమంత్రి, వైకాపా అధినేత సొంతంగా భూములు తీసుకున్నారు. 2009లో వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు 30 ఏళ్లు లీజుకు తీసుకోగా.. జగన్ సీఎం అయిన తర్వాత లీజును మరో 50 ఏళ్లు పొడిగించుకున్నారు. కానీ, ఆ రోజు నుంచి ఇవాళ్టి వరకు ప్రాజెక్టు కార్యరూపం దాల్చలేదు""గతంలో నాటు బాంబులు వేసి భయపెట్టారు. ఇష్టం లేకున్నా భూములు అమ్మాల్సిన పరిస్థితి తీసుకొచ్చారు. కోడెల శివప్రసాద్‌ని వేధించి చంపేశారు. ఫర్నీచర్‌పై శివప్రసాద్‌రావును వేధించిన వ్యక్తి.. ప్లాంట్ పేరుతో భూములు లాక్కొన్నారు. ఉద్యోగాలు ఇస్తాం.. భూములు అమ్మేయండని బలవంతంగా తీసుకున్నారు. మరోచోట 350 ఎకరాలను తీసుకున్నారు. ముడి సరకు కోసం 1100 ఎకరాలు తీసుకున్నారు. ఇక్కడి ప్రజల భూమిని తీసుకొని.. వారినే ఇబ్బందులకు గురి చేశారు""400 ఎకరాల అటవీ భూములను రెవెన్యూ భూములుగా మార్చేసి లాక్కున్నారని స్థానికులు చెబుతున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరుపుతాం. సరస్వతి పవర్ కింద ఎంత భూమి ఉంది. ఇందులో ఎలాంటి అవకతవకలు జరిగాయనే దానిపై విచారణ చేయాలని కలెక్టర్‌ను ఆదేశిస్తున్నా. పెట్టిన ప్రాజెక్టు అసలు ఎందుకు ముందుకెళ్లలేదో తేల్చాలి. కొండలు, చెరువులు.. ఇలా సహజ వనరులు ఉన్న మరో 24 ఎకరాలు ఆక్రమించుకున్నారు. భూములిచ్చిన రైతులకు అండగా ఉంటామని భరోసా ఇస్తున్నాం" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

వాళ్లు టపాసులా పేలితే.. మేం రాకెట్‌లా దూసుకెళ్తాం: రాజ్‌నాథ్ సింగ్

రాంచీ:ఝార్ఖండ్‌లో అధికారంలో ఉన్న జేఎం ఎం నేతృత్వంలోని ప్రభుత్వంపై కేంద్ర రక్ష ణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండ పడ్డారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) అధినేత హేమంత్ సోరెన్ నేతృత్వంలోని ఇండియా కూటమి టపాసులా పేలితే..భాజపా శక్తిమంతమైన రాకెట్‌లా దూసు కెళ్తూ రాష్ట్రాన్ని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని అన్నారు. హతి యాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ..సోరెన్ ప్రతిపా దకుడు మండల్ ముర్ము భాజపాలో చేరిన విషయంపై మాట్లాడుతూ జేఎంఎం మునిగి పోతున్న నావ అని తెలుసు కాబట్టే అతడు తమ పార్టీలో చేరారని అన్నారు. ఇదంతా చూస్తుంటే రాష్ట్రంలో ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారో స్పష్టమవుతోందని వ్యాఖ్యా నించారు.ప్రస్తుత ప్రభుత్వం ఆదివాసీలను అణచి వేస్తూ..వారి ప్రయోజనాలకు విరుద్ధంగా పనిచేస్తోందని దుయ్యబట్టారు. చొరబాటు దారులు రాష్ట్రాన్ని దోచుకుం టున్నారని..ఆదివాసీ జనాభా తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. భాజపాకు అధికారం ఇస్తే ఝార్ఖండ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రాల వరుసలో నిలబెడతామని హామీ ఇచ్చారు. 2027 నాటికి అమెరికా, చైనాల తర్వాత భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.81 మంది సభ్యులున్న ఝార్ఖండ్ అసెంబ్లీకి నవంబర్ 13, 20 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుండగా.. నవంబర్ 23వ తేదీన ఫలితాలు వెల్లడికానున్నాయి.

'మహా' సమరం ఆ ఇద్దరి మధ్యే.. ఉద్ధవ్ ఠాక్రే వ్యాఖ్యలు



ముంబయి: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారంలో జోరును పెంచాయి. అధికారం దక్కించుకోవడమే లక్ష్యంగా అధికార, విపక్ష కూటముల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో కొల్హాపూర్‌లోని రాధానగరిలో మాజీ సీఎం, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

8వ పేజీలో



హేమంత్ సోరెన్ హెలికాప్టర్ ఆలస్యం.. రాష్ట్రపతికి జేఎంఎం లేఖ

రాంచీ: ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన దృష్ట్యా ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ హెలికాప్టర్ టేకాఫ్ గంటన్నర పాటు ఆలస్యమైందని అధికారిక ఝార?ండ్ ముక్తి మోర్చా నేతలు ఆరోపించారు.ఈవిషయంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము స్పందించి, స్టార్ క్యాంపెయి నర్లకు సమ ప్రాధాన్యం ఉండేలా చూడాలని

పవన్ కామెంట్స్‌కు డీజీపీ కౌంటర్ మేం అలా పనిచేయం

అమరావతి : ఏపీలో వరుసగా మహిళలపై చోటు చేసుకుంటున్న అత్యాచారాల విషయంలో పోలీసు వ్యవస్థ స్పందిస్తున్న తీరుపై నిన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి.పోలీసులు నిందితులను శిక్షించే విషయంలో కులం చూడటంపై పవన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిపై డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పందించారు. అనంతపురంలో పోలీసు పరేడ్ కోసం వచ్చిన ఆయన పవన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు.దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ ఇదే తమ విధానం అని డీజీపీ తెలిపారు. తాము రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామన్నారు. రాజకీయ ఒత్తిళ్లతో మేం పని చేయబోమన్నారు.వాస్తవ పరిస్థితుల ఆధారంగానే ఏ కేసు నైనా విచారిస్తామని డీజీపీ తెలిపారు. ఎవరికి ఎంత ప్రాటోకాల్ ఇవ్వాలో అంతే ఇవ్వాలన్నారు. డీజీపీ ఆఫీస్ లో ఇప్పటికే సంతకాలు చేస్తున్న వారిలో ఏడుగురు ఐపీఎస్ అధికారులకు పోస్టింగ్ ఇచ్చామని, ముగ్గురిని సస్పెండ్ చేశామని డీజీపీ వెల్లడించారు. మిగిలిన వారిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.పోలీసులు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పనిచేయాలి, తాము అదే చేస్తున్నామని పవన్ వ్యాఖ్యలపై డీజీపీ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో చాలా తప్పిదాలు జరిగాయని, టీడీపీ కార్యాలయం పై దాడి చేస్తే ఒక్క కేసు కూడా నమోదు చేయలేదని గుర్తుచేసారు. నేరస్తుల వేలిముద్రలు గుర్తించే సిస్టం లేకుండా చేశారన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేశారా లేదా అన్నది చూడాలన్నారు.ఒక ఎంపీని కొట్టారన్న ఆరోపణలు వచ్చాయని, దానిపై నిజానిజాలు తేలలేదన్నారు. ఇటీవల సైబర్ క్రైమ్, సోషల్ మీడియా వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. వీటిని పూర్తిస్థాయిలో నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. చట్టానికి రాజ్యాంగానికి లోబడే తాము పని చేస్తున్నామన్నారు.

ఎడిటోరియల్

ఆత్మపరిశీలన అవసరం!

సొంతగడ్డపై చిరకాలంగా భారత క్రికెట్ జట్టు అజేయమైనదనే రికార్డు కుప్పకూలింది. భారత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ చేతిలో మనవాళ్ళు మొత్తం 3 టెస్టుల్లోనూ ఓటమి పాలయ్యారు.స్వదేశంలో టెస్ట్‌సిరీస్‌ను ఇలా 0-3 తేడాతో చేజార్చుకోవడం భారత క్రికెట్‌చరిత్రలో ఇదే ప్రథమం. కాగా, ఈ సిరీస్ పరాభవంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ర్యాంకింగుల్లో భారత్ అగ్రస్థానం ఆస్ట్రేలియాకు కోల్పోయి, ద్వితీయ స్థానానికి పడిపోయింది. ఆటలో గెలుపోటములు సహజమైనా, ఈ స్థాయి పరాజయం భారత జట్టు అత్యవసరంగా ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. టీ20ల మోజులో పడి టెస్ట్ క్రికెట్‌కు అవసరమైన కనీసపాటి సన్నద్ధత అయినా లేకుండానే బరిలోకి దిగిన మన ఆటగాళ్ళ నిర్లక్ష్యాన్ని నిలదీస్తోంది.ఆఖరుసారిగా 2012లో ఇంగ్లండ్‌కు చెందిన అలస్టయిర్ కుక్ చేతిలో ధోనీ సేన 2-1 తేడాతో టెస్ట్ సిరీస్‌లో ఓటమి పాలైన తర్వాత గత పుష్కరకాలంగా భారత క్రికెట్ జట్టు స్వదేశంలో ఎన్నడూ మళ్ళీ సిరీస్‌ను కోల్పోలేదు. భారత జట్టు సారథులు మారుతూ వచ్చినా, 18 టెస్ట్ సిరీస్‌లలో విజయం మనదే. కివీస్‌పైనా ఆ ట్రాక్ రికార్డ్ కొనసాగుతుందని అందరూ భావించిన నేపథ్యంలో ఇది ఊహించని ఎదురుదెబ్బ. గత నెలలో బెంగుళూరులో 8 వికెట్ల తేడాతో తొలి టెస్ట్, ఆ వెంటనే పుణేలో 113 పరుగుల తేడాతో మలి టెస్ట్ ఓడిపోయినప్పుడే సిరీస్ చేజారింది.అయితే, ముంబయ్‌లో జరుగుతున్న ఆఖరి టెస్ట్‌లోనైనా గెలిచి, భారత జట్టు పరువు నిలుపుకొంటుందని ఆశించారు. చివరకు ఆ ఆశను కూడా వమ్ము చేసి, కివీస్ ముందు మన ఆటగాళ్ళు చేతులెత్తేయడం ఇప్పుడిప్పుడే మర్చిపోలేని ఘోర పరాభవం. ముంబయ్‌లో 147 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని సైతం ఛేదించలేక ఆదివారం భారత జట్టు 121 పరుగులకే ఆలౌట్ అవడంతో, అవమానకరమైన రీతిలో 0-3 తేడాతో సిరీస్‌ను పోగొట్టుకోవాల్సి వచ్చింది. కచ్చితంగా ఇది భారత జట్టుకు మేలుకొలుపు.భారత జట్టు వ్యూహరచన లోపాలు కొల్లలు. కివీస్‌తో బెంగుళూరు టెస్ట్‌లో టాస్ గెలిచాక మన వాళ్ళు మొదట బ్యాటింగ్ ఎంచుకోవడం అలాంటిదే. బ్యాట్స్‌మన్ల ఆర్డర్‌లో అనూహ్య ప్రయోగాల సంగతీ అంతే. ఇక, అవసరం లేకున్నా పుణేలో బంతి సుడులు తిరిగేలా పిచ్ రూపొందించారు. అదీ ప్రత్యర్థి జట్టుకే లాభించింది. కాబట్టి, భారత జట్టులోని మేధాబృందం ఆగి, ఆలోచించాలి.సిరీస్‌కు ముందు దులీప్ ట్రోఫీలో ఆడాలని చెప్పినా, మరిన్ని వసతుల కోసం అనంతపురం నుంచి బెంగు ళూరుకు వేదిక మార్చినా అగ్రశ్రేణి ఆటగాళ్ళు ముందుకు రాకపోవడం ఘోరం. వారిని అందుకు అనుమతించడం ఒక రకంగా క్రికెట్ బోర్డ్ స్వయంకృతాపరాధమే. దాని పర్యవసానం, సిరీస్ భవిత తొలి టెస్ట్, తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగుల అత్యల్పస్కోర్‌కి భారత్ అవుటైనప్పుడే అర్థమైపోయింది.స్పిన్ ఆడడంలో భారత ఆటగాళ్ళు దిట్టలని ప్రతీతి. కానీ, అదంతా గతం. ఇప్పుడు పరిస్థితి మారింది. జట్టులో బెస్ట్ బ్యాట్స్‌మెన్ అయిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు ఇద్దరూ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్‌లో తరచూ ఔటవుతున్నారనీ, 2021 - 2024 మధ్య సొంత గడ్డపైన స్పిన్ బౌలింగ్‌లో సాధించిన సగటు పరుగులు 30 మాత్రమేననీ విశ్లేషకులు లెక్కలు తీశారు. అసాధారణ స్పిన్నర్లు కాకున్నా, కివీస్ బౌలర్ల చేతుల్లో భారత ఆటగాళ్ళు టకటకా ఔటవడం చూస్తే, స్పిన్‌లో మనం మాస్టర్లం కాదని తాజా సిరీస్ ఎత్తిచూపినట్టయింది.అలాగే, ఎర్ర బంతితో ఆడే టెస్ట్‌లకూ, తెల్ల బంతితో నడిచే టీ20 లకూ మధ్య చాలా తేడా ఉందని ఆటగాళ్ళు గ్రహించాలి. అన్ని బంతులూ ఆడి తీరాలి, పరుగులు చేయాలనే టీ20ల ధోరణితోనే టెస్ట్‌లు ఆడితే చిక్కులు తప్పవు. 2021లో టెస్ట్ ఓపెనర్‌గా ఇంగ్లండ్‌లో సక్సెస్ సాధించిన రోహిత్ మార్చుకున్న టీ20 ధోరణితోనే కివీస్‌పై ఆడడం వల్ల ఇబ్బంది పడ్డారు. కెప్టెన్‌గా ఆయనే పరుగులు చేయకపోతే, జట్టు పైన, ఆయన సారథ్యంపైన ఒత్తిడి తప్పదు.గతంలో 2011-12 ఆస్ట్రేలియా పర్యటన భారత జట్టు నుంచి ద్రావిడ్, లక్ష్మణ్‌ల రిటైర్మెంట్‌కు దారి తీసింది. చరిత్ర పునరావృతమై, ఇప్పుడు రానున్న టూర్ కోహ్లీ, రోహిత్‌లకు చివరిది అవుతుందా? చెప్పలేం. అనూహ్యంగా వారిద్దరూ విఫలమైన కివీస్ సిరీస్ పరిస్థితే ఆస్ట్రేలియా టూర్ లోనూ ఎదురైతే, సీనియర్లు రిటైర్ కావాలంటూ ఒత్తిడి పెరుగుతుంది. ఇక, వచ్చే వరల్డ్ టెస్ట్ ఛాంపి యన్ షిప్ విషయానికొస్తే, కివీస్ సిరీస్ దెబ్బతో వరల్డ్ టెస్ట్ ర్యాకింగుల్లో మన స్థానం పడిపోయినందున భారత్ ఫైనల్‌కు చేరడం కష్టమే.ఇంకా చెప్పాలంటే, ఆస్ట్రేలియాను దాని సొంత గడ్డపై 4-0 తేడాతో ఓడిస్తే కానీ, మన ఫైనల్ ఆశ పండదు. ఏ రకంగా చూసినా అసాధ్యమే. ఈ పరిస్థితుల్లో ఆస్ట్రేలియా టూర్‌లోనైనా మన జట్టు మితిమీరిన ఆలోచనలు, అంచనాలు పక్కనబెట్టి కేవలం ఆడు తున్న టెస్టులపై ఒకదాని వెంట మరొకటిగా దృష్టి పెడితే మేలు. పరిస్థితులు, పిచ్ స్వభావాన్ని బట్టి అప్పటికప్పుడు ఆట తీరును మలుచుకోవాలే తప్ప, ముందుగానే ఓ నిర్ణయానికి వచ్చి దూకుడు చూపుదామనుకుంటే చిక్కే. మారకపోతే మళ్ళీ కివీస్‌తో సిరీస్‌లో లాగా బోర్లా పడక తప్పదు.నిజానికి, భారత్ ఇప్పటికీ మంచి జట్టే. ఆటగాళ్ళలో ప్రతిభకు కొదవ లేదు. అయితే, టాలెంట్ ఎంత ఉన్నా ఆటలో టెంపర్‌మెంట్ ముఖ్యం. వాటికి తోడు కింద పడినా మళ్ళీ పైకి లేచి సత్తా చాటే చేవ కీలకం. మన జట్టు ఇప్పుడు వీటిని ప్రదర్శించాలి. అందుకోసం తాజా సిరీస్ ఓటమికి కారణాలను ఆత్మపరిశీలన చేసుకోవాలి. భారత క్రికెట్ చరిత్రలో ఎన్నడూ లేనట్లుగా 3-0 తేడాతో సిరీస్‌ను కోల్పోయి, ఈ అధ:పాతాళానికి ఎలా పడిపోయామో స్వీయ విశ్లేషణ జరుపుకోవాలి. టీ20 వరల్డ్ కప్‌లో విజేతగా నిలిచిన ఆనందాన్ని మర్చిపోక ముందే ఈ పరాజయాన్ని ఎలా కోరి కొని తెచ్చుకున్నామో విశ్లేషించుకోవాలి. ఎంతైనా, పరాజయాలే విజయాలకు మొదటి మెట్టు కదా!

ఆంధ్రప్రదేశ్ మొదటి రెండు స్థానాల్లో ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి విశేషంగా కృషి చేస్తున్నారు: కొలుసు పార్థసారథి

(మొదటి పేజీ తరువాయి)

జాబ్ కార్డులు ఇచ్చిన వారందరికీ ఉపాధి హామీ పథకం కింద వంద రోజులు పని దినాలు కల్పించాలని మంత్రి పార్థసారథి ఆదేశించారు. 2.64 లక్షల మంది కూలీలు, ఉపాధి పనులు చేపట్టడానికి అనేక అవకాశాలు ఉన్నప్పటికీ పనులు చేయకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. ఉపాధి పనులు చేయకపోతే జిల్లా అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని అభివృద్ధి పనులకు అనుసంధానించాలని ఆయన సూచించారు. కూలీలకు పనులు లేక ఇబ్బందులు పడుతుంటే ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. అత్యధికంగా నిధులు వచ్చే ఉపాధి హామీ పథకంపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చెరువులు తవ్వకం, రహదారులు, భవనాలు నిర్మించడంతోపాటు ఉద్యాన పంటలు నాటడం వంటి పనులు చేపట్టాలన్నారు. బాపట్లలో ఉద్యాన పంటలకు అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. అక్రమాలు జరిగినచోట సమగ్ర విచారణతో చర్యలు తీసుకోవాలన్నారు. పలు ఆరోపణలపై పరిశీలిం చాలన్నారు. అలాగే డిఆర్డిఏ పరిధిలోని వివో లీడర్లపై ఫిర్యాదులు వస్తున్నాయని విచారణ జరిపించాలన్నారు. పాడుపు మహిళల సొమ్ము కాజేస్తున్న అంశాలపై దృష్టి సారించాలన్నారు. పంట కాల్వల మరమ్మతు పనుల అంచనాలు, మంజూరు జనవరి నాటికి పూర్తి కావాలన్నారు. తక్షణమే టెండర్లు పిలిచి మార్చి నెల ఆఖరికి పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని జల వనరుల శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ విధానం పూర్తి చేయడానికి తక్షణమే అంచనాలు రూపొందించాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ కింద గతంలో నిర్మించుకున్న గృహాలకు నిధులు మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని గృహ నిర్మాణ శాఖామ ంత్రి చెప్పారు. నిధులు ఇవ్వకపోవడంతోనే నిర్మాణాలు నిలిచాయని, సర్వే వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో 50వేల 415 గృహాలు మంజూరు కాగా, 16, 362 గృహాలు నిర్మాణం పూర్తయిందన్నారు. 12,014 నిర్మాణాలు మొదలు కాలేదని, పునాది స్థాయిలో 10,504 గృహాలు ఉండగా, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. గృహ నిర్మాణాలు వేగంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాలలో ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి ముందుకు తీసుకువెళ్లాల న్నారు. ధాన్యం సేకరణకు అధికారులు సిద్ధం కావాలన్నారు. మిల్లులు గుర్తింపు, గోతాముల కొనుగోలు, టెండర్ల ప్రక్రియ, తేమ యంత్రాల కొనుగోలు తక్షణమే పూర్తి చేయాలన్నారు. 57 మిల్లులులో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరిం చాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సమర్థంగా ధాన్యం సేకరణ చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు వాహనాలలో తరలింపులు పారదర్శకంగా ఉండాలన్నారు. 48 గంటలలోనే ధాన్యం కొనుగోలు సొమ్ము రైతులకు చెల్లిం చాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను సిద్ధంగా ఉంచిందన్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరగ రాదన్నారు. పంటకాల్వల ఆధునికీకరణ పనులు జిల్లాలో వేగంగా చేపట్టాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పంట కాలువలలో నీటి ప్రవాహంపై అధికారులు పర్యవేక్షణ ఉండాలని సూచించారు. కాల్వల లాకుల వద్ద లస్కర్లను తక్షణమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. నీటి విడుదల సమయంలోనే కాలువల మరమ్మతు పనులు ఎలా చేస్తారని అధికారులను ప్రశ్నించారు. కాల్వల నిర్వహణ, పర్యవేక్షణ లోపంతోనే పలు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా కొన్ని కాల్వలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో నీటిని నిలిపి వేగంగా పనులు చేసి నీటిని విడుదల చేయాలన్నారు. ఎత్తిపోతల పథకాలు నిరుపయో గంగా మారుతున్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భావనాసి రిజర్వాయర్ కు నీరంధించే ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. కొరిశపాడు ఎత్తిపోతల పథకం పనులు నిలిచిపోవడంపై ఆరా తీశారు. ఈ పథకం నిర్మించి 15 సంవత్సరాలు పూర్తయినప్పటికీ నిరుపయో గంగా ఉందని, గుత్తేదారుగా పనిచేస్తున్న మెగా సంస్థ ద్వారా పనులు తక్షణమే పూర్తి చేయించాలన్నారు. 531 ఎకరాలకు సేకరణకు రూ.82 కోట్ల నిధుల అవసరతపై నివేదిక ఇవ్వాలన్నారు. మార్టూరు బొమ్మనంపాడు గ్రామాల్లో నీటి సమస్యతో గృహ నిర్మాణాలు పూర్తిగా నిలిచాయన్నారు. నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు బాపట్ల జిల్లాకు 200 ట్రాన్స్ఫార్మర్లు వచ్చాయన్నారు. 88 కోట్లు ఖర్చు అవుతాయని, రెండు నెలలలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పూర్తి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పాలాలకు అవసరమైన సోలార్ ప్యానల్ ప్లేట్లు, ట్రాన్స్ఫార్మర్లు, పశువులు, వాహనాలు చోరీకి గురవుతున్నాయన్నారు. దొంగతనాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్పీకి వివరించారు. వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతోనే బాపట్ల జిల్లా పురోభివృద్ధిలోకి మైనస్తోందని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లలో నకిలీ ధ్రువీకరణ పత్రాలు ఉంటే విచారించి తొలగించాలన్నారు. అక్రమాలు జరగడానికి వీలు లేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందించే బాధ్యత అధికారులదేనన్నారు. జల వనరుల శాఖ అధికారులు క్షేత్ర పరిశీలన లేకపోవడంతోనే చివరి భూములకు సాగునీరు అందడం లేదన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపమే సాగునీటి సమస్యలు వస్తున్నాయ అన్నారు. తదుపరి సమావేశంలో సమగ్ర వివరాలతో హాజరుకావాలని ఆదేశించారు. చివరి భూములకు నీరు సక్రమంగా అందకపోవడం ద్వారా పంటలన్నీ దెబ్బతింటున్నాయని వివరించారు. రైతులు నష్టాల పాలఅవుతుంటే జల వనరులు, డ్రైనేజీ శాఖ అధికారులకు ఇవేమి పట్టడం లేదని అసహనం వ్యక్తం చేశారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ బాపట్ల లక్ష్యంతో యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వ్యవసాయ రంగం ద్వారా రానున్న ఐదేళ్లలో రూ.38 వేల 165 కోట్లు ఆదాయం లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. పరశు రామిక రంగంలో రూ.13,862 కోట్లు ఆదాయం సాధించాలని లక్ష్యం కాగా, సేవా రంగంలో రూ.23,033 కోట్లు ఆదాయం గడించడం లక్ష్యంగా పనిచేస్తున్నా మన్నారు. దీపం-2 పథకం కింద ఒక కుటుంబానికి ఏడాదిలో రు.2,475 లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. జిల్లాలోని 3.53 లక్షల మంది లబ్ధిదారులకు ఏడాదికి రూ.87.48 కోట్లు ఖర్చు చేస్తుండగా, రానున్న ఐదేళ్లలో రూ.437.40 కోట్లు ఖర్చు చేయనుందన్నారు. ఇటీవల కృష్ణానది విపత్తుతో దెబ్బతిన్న గృహాలు, పంటలకు రూ.69 కోట్ల పరిహారం చెల్లించినట్లు వివరించారు. సమగ్ర ప్రణాళికతో జిల్లా అభివృద్ధికి అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. గుంటూరు ఛానల్ విస్తరణ పనులు వేగంగా చేపట్టాలని శాసనమండలి సభ్యులు కె లక్ష్మణరావు అన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణ జరిగితే 25 వేల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. ఇందుకోసం ప్రూఫ్ 143 కోట్ల నిధులు విడుదలైనప్పటికీ పనులు జరగకపోవడంపై ఆరా తీశారు. వైద్య కళాశాల నిర్మాణం త్వరగా పూర్తిచేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చూడాలన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించాలని శాసనమండలి సభ్యులు టి మాధవరావు కోరారు. డి ఆర్ సి సమావేశంలో అంశాలను అజెండాలో చేర్చాలని కోరారు. అలాగే ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే భారతి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లస్కర్ల నియామకం వేగంగా చేపట్టి సమస్యల పరిష్కరించాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మంత్రిని కోరారు. ఉచిత ఇసుక విధానం ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఇసుక సమస్యలు పరిష్కరించాలన్నారు. ఉచిత ఇసుక విధానం సక్రమంగా అమలు కావడం లేదని చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య మంత్రి దృష్టికి తెచ్చారు. చీరాల పర్చూరు నియోజకవర్గంలో ఇష్టం వచ్చినట్లు క్షేత్రస్థాయిలో ఇసుక కొందరు అక్రమంగా తవ్వుకొని వెళ్తున్నారని చెప్పారు. అక్రమ తవ్వకాలను అరికట్టాలన్నారు. ఇసుక తవ్వకాలకు ఏ ప్రాంతంలో అనుమతులు ఇచ్చారో స్పష్టంగా తెలపాలని కోరారు. కే డబ్ల్యూ డి ఆయకట్టు భూములకు సాగునీరు అందించాలన్నారు. సక్రమంగా నీరందక రైతులు నష్టపోతున్నారని వివరించారు. రైతులను దృష్టిలో పెట్టుకొని సాగునీరు అందరికీ సమానంగా విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, సిపిఓ శ్రీనివాసరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూ స్థలాలకు రక్షణ కల్పించాలి: జిల్లా కలెక్టర్ ఆదేశం

రాయల్ జర్నలిజం, కురబలకోట, నవంబర్ 5: మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలు, భూములకు తగిన విధంగా రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కురబలకోట మండలం అంగళ్ళు గ్రామాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శిం చారు. ఈ సందర్భంగా అంగళ్లు మందలి విశ్వం ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఎన్హెచ్ 42 ను ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 118లో జరిగిన ఆక్రమణలను తొలగించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని తాసిల్దారు, సిబ్బందితో కలిసి కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నెంబర్ 118 లో 3.66 ఎకరాల పూర్తి రస్తా పోరంబోకు ప్రభుత్వ భూమి ఉందని, ఇందులో 28 సెంట్ల స్థలం ఆక్రమణకు గురి అయినట్లు తాసిల్దారు కలెక్టరుకు వివరించారు. ఆక్రమణకు గురైన స్థలంలో 12 అక్రమ కట్టడాలు ఉన్నాయని, వాటిలో

నాలుగు చిన్న రేకుల షెడ్లు, మిగిలినవి బేస్మెంట్లు ఏర్పాటు చేసుకున్నారని వాటన్నింటినీ తొలగించి ప్రభుత్వ పరంగా స్వాధీనం చేసుకున్నామని, ఆ ప్రాంతంలో ట్రెంచ్ ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతం మ్యాపులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే వెంటనే ఆపాలని వీఆర్వోలు, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ భూములను కాపాడడం అధికారుల బాధ్యత. ప్రభుత్వ స్థలాలు, భూములకు తగిన విధంగా రక్షణ కల్పించాలని, విధుల నిర్వహణలో ఎవ్వరూ నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు తపస్విని, ఆర్ ఐ బాలసుబ్రమణ్యం, ఎస్సై దిలీప్ కుమార్, సర్వేయర్ భువనేశ్వరి, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూపీ మదర్సా చట్టం రాజ్యాంగబద్ధమే: సుప్రీంకోర్టు

దిల్లీ: ఉత్తర్‌ప్రదేశ్‌లో వేల సంఖ్యలో ఉన్న మదర్సాలకు భారీ ఊరట లభించింది. యూపీ మదర్సా ఎడ్యుకేషన్ చట్టం రాజ్యాంగబద్ధమేనని మంగళవారం సుప్రీంకోర్టు కీలకతీర్పు వెలువరించింది.ఈ చట్టాన్ని సమర్థించిన అత్యున్నత న్యాయస్థానం.. గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది.ఉత్తరప్రదేశ్ మదర్సా చట్టం రాజ్యాంగ వ్యతిరేకమని పేర్కొంటూ గతంలో అలహాబాద్ హైకోర్టు దానిని రద్దు చేసిన సంగతి తెలిసిందే. అది లౌకికవాద భావనకు విరుద్ధమైనదని ఆ సందర్భంగా తెలిపింది. దాంతో ఆ అంశం సుప్రీంకోర్టుకు చేరింది. ఇది రాజ్యంగ విరుద్ధమంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు సరైనది కాదని తెలిపింది. ఈ తీర్పు 10వేల మదర్సా టీచర్లు, 17 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుపైనా ప్రభావం చూపుతోందని అప్పట్లో పేర్కొంది. ప్రస్తుత తీర్పుతో 16వేల మదర్సాల కార్యకలాపాలు యథావిధిగా కొనసాగనున్నాయి.

సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

రాయల్ జర్నలిజం (కాకు మాను): కాకుమాను మండల పరిధిలోని కొమ్మూరు గ్రామంలో మంగళవారం సమాచార హ క్కు చట్టం గురించి అవగా హ న సదస్సు నిర్వహించటం జరి గినది .ఈ కార్యక్రమంలో పా ల్గొన్న పాన్నూరు ఏడిఏ రామ కోటిశ్వరి మాట్లాడుతూ సమా చార హక్కు చట్టం కేంద్ర ప్రభు త్వం ద్వారా 2005 సంవత్సరం నుంచి అమలులోకి వచ్చినట్లు తెలియజేశారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వం నుండి జరుగుతున్న ప్రతి కార్యక్రమము యొక్క వివరాలు మరియు ప్రభుత్వ కార్యాలయం కు సంబంధించి ఏ సమాచారం అయినా పౌరులు పొందవచ్చని తెలియజేశారు. ఈ సమాచార హక్కు చట్టం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియమించబడినటువంటి కమిషనర్ల ద్వారా పర్యవేక్షించబడుతుందని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి కె కిరణ్మయి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరిన సమాచారం 30 రోజులలోపు సంబంధిత అధికారులు అందించవలసిన అవసరం ఉన్నదని తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ ఆ కార్యాలయానికి సంబంధించిన ఉద్యోగుల వివరాలు మరియు ఆ కార్యాలయం ద్వారా అందించే పథకాలు మొదలైన వాటితో కూడిన సమాచారం ఉండే వివరాలు 4.1(b) ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. సంబంధిత అధికారులు 30 రోజుల లోపు సమాచారం అందించలేకపోయినట్లైతే అప్పిలేట్ అధికారి అప్పిలేట్ అథారిటీకి ఫిర్యాదు చేయటం ద్వారా సరియైన సమాచారాన్ని పౌరులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ శుభనారాయణ, వి ఎ ఎ షేక్ మెహరాజ్ సుల్తానా మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా ఏలూరు జిల్లా

బిల్లీ/ ఏలూరు,రాయల్ జర్నలిజం నవంబర్ 05: ఏలూరు జిల్లా ను ఫుడ్ ప్రాససింగ్ హబ్ గా తీర్చిదిద్దాలని అందుకు అవసరమైన నీరు, రోడ్డు మరియు రైల్వే కనెక్టివిటీ, వ్యవసాయ ఉత్పత్తులు, మరియు వ్యవసాయ ఆధారిత పరిశ్రమల స్థాపనకు అన్నివిధాల సానుకూల పరిస్థితులు ఏలూరు జిల్లాలో ఉన్నాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కూమార్ ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అనిత ప్రవీణ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారి కార్యాలయంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం అనిత ప్రవీణ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ ఉత్పత్తుల విలువ గణనీయంగా పెరగడమే కాకుండా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి దోహదం చేస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వ్యవసాయంపై ఆధారపడి రైతులు జీవనం సాగిస్తున్న నేపథ్యంలో పరిశ్రమల ఏర్పాటు వలన స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి వీలుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా వరి, గోధుమ, మొక్కజొన్న, చెరకు, పండ్లు, కోకో, పామాయిల్, కొబ్బరి, నిమ్మ, కూరగాయలు వంటి పంటలు సాగు చేస్తుండటం వల్ల తమ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అనువుగా ఉంటుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆమెకు వివరించారు. ఏలూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయడం వలన రైతులు తమ ఉత్పత్తులను స్థానికంగానే విక్రయించుకునే వెసులుబాటు లభించడంతో పాటు గిట్టుబాటు ధర పొందడానికి వీలుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినతిపత్రంలో పేర్కొన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని స్థానికులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తుందని, తద్వారా గ్రామీణ ప్రాంత యువత వలస వెళ్ళడాన్ని తగ్గిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనకు అవసరమైన ప్రోత్సాహకాలు, రాయితీలు, సహాయాన్ని అందించాలని, ఏలూరు జిల్లాను ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా మార్చడానికి పూర్తి సహకారం అందించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చేసిన విన్నపానికి కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అనిత ప్రవీన్ సానుకూలంగా స్పందించారు. ఏలూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు చేయడానికి ఆమె హామీ ఇచ్చినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

మంత్రి కొలుసు పార్థసారధికి వినతిపత్రం అందించిన "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్" సభ్యులు...

రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 05 : అర్హులైన జర్నలిస్టులకు నివేస స్థలాలలే కాకుండా తక్కువఖర్చుతో ప్రభుత్వమే ఇల్లు కుడా నిర్మి0చి ఇచ్చే యోచనలో ముఖ్యమంత్రి ఉన్నారని బాపట్ల జిల్లా ఇ0చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మంగళవారం బాపట్ల జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన మంత్రి కోలుసు పార్థసారథిని "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్" సభ్యులు కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరించి పలు అ0శములకు సంబంధించిన వినతి పత్రమును అందించారు. బాపట్ల జిల్లా ఇ0చార్జ్ మంత్రి, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారథిని కలిసి జర్నలిస్టుల సమస్యలు వివరించారు.

1. బాపట్ల జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు 50% రాయితీ అన్ని జిల్లాల్లో ఇచ్చారు,బాపట్ల జిల్లాలో కూడా ఇవ్వాలని,
2. జర్నలిస్టులకు నివేశస్థలాలు ఇవ్వాలని,
3. వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని,
4. బాపట్ల జిల్లాలో హెల్త్ కార్డులు పనిచేయటం లేదని,
5. జర్నలిస్టులకు రైల్వే పాస్ కరోనా టైంలో ఆపివేసినారు తిరిగి పునర్ధరించాలని మంత్రి పార్థసా రథికి ఇచ్చిన వినతి పత్రం లో పొందు పరచారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మీడియా సమావే శంలో మాట్లాడుతూ "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు నా దృష్టికి తీసుకువచ్చిన జర్నలిస్టులు పిల్లలకు ప్రైవేటు స్కూల్లో 50% రాయితీ పక్క జిల్లాల్లో ఇచ్చారు అని , బాపట్ల జిల్లాలో ఇవ్వలేదని తన దృష్టికి సమస్యను తీసుకుని వచ్చారు వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడతానని అన్నారు, ఐతే వెంటనే వేదికపైనున్న జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి దానిపై జర్నలి స్టులు పిల్లలకు ప్రైవేటు స్కూళ్లలో 50% రాయితీ ఇచ్చే విషయంగా జీవోను ఈ రోజే విడుదల చేశామని చెప్పారు. ఇది చాలా శుభ పరిణామమని మంత్రి అన్నా రు. అదేవిధంగా జర్నలిస్టులు నివేశ స్థలాలు గురించి కూడా వివరిస్తూ నివేశిస్థలాలే కాకుండా జర్నలిస్టులకు తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టించే ప్రతిపాదన కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టిలో ఉన్నదని, జర్నలిస్టులకు రైల్వే పాస్ లను పునర్ధరించే విషయం కూడా మాట్లాడతానని, ఇంకా పలు జర్నలిస్టుల సమస్యలపై మంత్రి పార్థసారథి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథికి బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, కోశాదికారి బుర్రా ఆ0జనేయులు, బండ్రేడ్డి గోపి, పరిశా వెంకట్, కే.చంటి, విన్నకోట శ్రీనివాసరావు, క్రోసూరి లక్ష్మినారాయణ, జోగి సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల జీతం బకాయిలు తక్షణం చెల్లించాలి

ఏలూరు,,రాయల్ జర్నలిజం, నవంబర్ 05:శి సత్య సాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్ మెయింటెనెన్స్ వర్కర్స్ జీతాలు చెల్లించాలని యూనియన్ గౌరవాధ్యక్షులు డేగా ప్రభాకర్ జిల్లా కలెక్టర్ కే. వెట్రి శెల్వి కి మెమొరాండం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి,తూర్పుగోదావరి జిల్లాల ఏజెన్సీ మెట్టప్రాంత ప్రజలకు గోదావరి జలాలను మంచినీరుగా అందించడానికి భగవాన్ సత్యసాయి గారు ఈ మంచినీటి పథకం వారి ట్రస్ట్ తరపున ఏర్పాటు చేశారనీ,ప్రభుత్వం ఈ పథకం మెయింటెనెన్స్ బాధ్యతను ఎల్ అండ్ టి కంపెనీకి 2007లో అప్పగించారనీ,గత ప్రభుత్వం ఎల్ అండ్ టి వారికి ఈ పథకం నిర్వహణ ఖర్చులు సరిగా చెల్లించకపోవడంతో 14 సంవత్సరాలు నడిపి బాధ్యతల నుండి వైదొలగి బిల్లుల కొరకు ప్రభుత్వంపై కోర్టుకెళ్లారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పురుషోత్తమ పట్నం పంపింగ్ ద్వారా ఏజెన్సీ ప్రజలకు గోదావరి జలాలను మంచినీరు అందించే కార్మికులకు 14 నెలలుగా జీతాలు లేవని ఆవేదన వ్యక్తం

చేశారు.ఈ స్కీములో పనిచేస్తున్న వారంతా పేదవర్గాల వారు, గిరిజన,దళిత పేద వర్గాలకు చెందిన కార్మికులు ఈ స్కీం లో గత 17 సంవత్సరాలుగా పనిచేస్తున్నా స్కిల్డ్ జీతాలు చెల్లించడం లేదని విమర్శించారు. రెక్కాడితే గాని డొక్కాడని రోజువారి వేతనంపై పనిచేసే వారి సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జెడ్ మేడపాడులో ధాన్యం కొనుగోలు కేంద్రం ఆరంభం

మండపేట(రాయల్ జర్నలిజం) మండపేట మండలం ద్వార పూడి (జెడ్. మేడపాడు) ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రం ఆరంభం కానుంది. 2024-2025 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు కు డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 6 బుదవారం ఉదయం 11 గంటలకు మండలం లోని జెడ్. మేడ పాడు సొసైటీ వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ ప్రారంభిస్తారు. జాయింట్ కలెక్టర్ జిల్లా సహకార అధికారి, సివిల్ సప్లై డి ఏం లు విచ్చేస్తారు.ద్వారపూడి 3, (జెడ్. మేడపాడు పి ఏ సి ఎస్) రైతు సేవా కేంద్రం లో కొనుగోలు కేంద్రం ఆరంభిస్తారు.

అత్యాచార ఘటన అమానుషం

- *బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక*
- *అరెస్ట్ అయిన నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పురందరేశ్వరి ఎస్పీకి సూచించారని తెలిపిన నర్సిపల్లి హారిక*

రాజమహేంద్రవరంరాయల్ జర్నలిజం నవంబర్ 05:తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రీ రూరల్ కడియంలోని ఓ నర్సరీలో పనిచేస్తున్న వివాహిత మహిళపై గంజాయి మత్తులో కొందరు యువకులు అత్యాచారం చేయడం చాలా దారుణమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కడియం మండలం బుర్రీలంక గ్రామంలో మృతి చెందిన మహిళ కుటుంబాన్ని పరామర్శించారు. కూటమి ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.మహిళ మృతికి కారణమైన నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే జిల్లా ఎస్పీతో ఎంపీ పురందరేశ్వరి ఫోన్లో మాట్లాడారని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు హారిక.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు హారిక మాట్లాడుతూ బతుకుదెరువుకోసం పొట్ట చేతపట్టుకుని వచ్చిన అమాయకురాలిని కొందరు దుర్మార్గులు గంజాయి ముత్తులో దారుణంగా

అత్యాచారం చేసి హతమార్చడం క్షమించరాని నేరం అన్నారు.ఉపాధి కోసం వచ్చిన మహిళ కుటుంబం కొంతకాలంగా తూర్పుగోదావరి జిల్లా కడియంలో నివాసం ఉంటోందని ఈ ఘటనతో ఆ కుటుంబం రోడ్డున పడిందని ఆమే పేర్కొన్నారు.ఇప్పటికే స్థానిక శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మంత్రి కందుల దుర్గేష్ కూడా వచ్చి కుటుంబానికి భరోసా ఇచ్చారని తోచిన ఆర్థిక సాయం కూడా చేశారన్నారు హారిక ఎంపీ పురందరేశ్వరి కూడా కేసులో ఉన్న నిందితులకు కఠిన శిక్ష విధించాలని ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు ఆమె తెలిపారు ఈ తరహా ఘటనలు సభ్య సమాజం తలదించుకునేవన్నారు ప్రశాంతమైన కడియం నర్సరీ ప్రాంతంలో ఇలాంటి దుర్ఘటనలు జరగడం బాధాకరమని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతురాలి కూతురు కుమారుడికి ధైర్యం చెప్పి బిజెపి నేతలతో కలిసి ఆర్థిక సాయం అందించారు.

మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్‌పై త్రీ టౌన్‌లో ఫిర్యాదు

రాజమహేంద్రవరం రాయల్ జర్నలిజం, నవంబర్ 05: మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్‌పై తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పట్ల దుష్ప్రచారం... నగర ప్రతిష్టను దెబ్బతీసేలా అతని సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నందున మార్గాని భరత్ రామ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు టీడీపీ నాయకులు యిన్నమూరి ప్రదీప్, నల్లం శ్రీను, బుడ్డిగ రవి, చాపల చిన్నరాజు తదతరులు ఫిర్యాదు చేశారు. అనంతరం యిన్నమూరి ప్రదీప్, నల్లం శ్రీను, చాపల చిన్నరాజు మీడియాతో మాట్లాడారు. గోదావరి నది పుణ్య స్నానం అనేది హిందువులు చాలా పవిత్రంగా భావిస్తారని, అందులోనూ కార్తీక మాసం నేపథ్యంలో రాజమండ్రి నుంచే కాకుండా చుట్టు పక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు వచ్చి గోదావరి నది పుణ్యస్నానాలు ఆచరించి పూజాది కార్యక్రమాలు నిర్వహించడం అనాదిగా వస్తోన్న సంప్రదాయమ న్నారు. అలాంటి గోదావరి నది కాలుష్యంగా ఉందని, చెత్తా చెదారం పేరుకుపోయిందని రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తన సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం చేస్తున్నారని, అతని వ్యవహారం భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. ఎంతో శుభ్రంగా ఉన్న స్నానపు ఘాట్లు అపరిశుభ్రంగా ఉన్నాయంటూ మాజీ ఎంపీ భరత్ రామ్ ప్రచారం చేయడం నగర ప్రతిష్టను, భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. అంతే కాకుండా ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల పట్ల చెడు ప్రచారం చేస్తున్నారని, విద్యుత్ ఛార్జీలు పెంచకపోయినా పెంచినట్టు, ఉచిత ఇసుక విధానం అమలు చేస్తున్నా ఇసుక దొరకడం లేదని, అధిక ధరకు విక్రయిస్తున్నారంటూ మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అసత్య ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. అతను ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని, ఐదు నెలలుగా అతనిలో మార్పు వస్తుందని చూశామని, అతనిలో ఎలాంటి మార్పు రానందున అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. తమ ప్రభుత్వంపై ఇటువంటి అసత్య ప్రచారాలు చేసినా చేయించినా చూస్తు ఊరుకోమని హెచ్చరించారు.

మార్టిన్ లూథర్‌కు ఘన సన్మానం

రాజమహేంద్రవరం రాయల్ జర్నలిజం మున్సిపల్ కాలనీ లోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మార్టిన్ లూథర్ ను ఘనంగా సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వేశ్వర రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ కు ఎస్సీ ఎస్టీ రాష్ట్ర పరిసీలకులుగా మరియు గోపాల పురం ఇన్చార్జ గా బాధ్యతలు అప్పగించిన సందర్భంగా జిల్లా హ్యూమన్ రైట్స్ చైర్మన్ పట్నాల శ్రీనివాస్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వాడయర్, సత్యానంద్ హరిబాబు, సత్యనారాయణ, షరీఫ్ ,రమేష్ శ్రీధర్ సువర్ణ శారదా, జ్యోతి, నల్ల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగుల చవితి

సీతానగరం (రాయల్ జర్నలిజం) నాగుల చవితి పర్వదినం సందర్భంగా భక్తులు మంగళవారం తెల్లవారుజామున తలారు స్థానం చేసి భక్తి పూర్వకంగా పుట్ట వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి చలిమిడి వడపప్పు ,కోడి గుడ్డు, పాలు పుట్టలో వేసి స్వామి వారిని పూజించి అనంతరం తీర్థప్రసాదలను భక్తి పూర్వకంగా సేవిస్తారు .ఈ కార్యక్రమంలో స్వామివారికి నైవేద్యంగా కోడిగుడ్డు, పాలు ,వడపప్పు ,నువ్వుల చిమిలి, అలాగే కుంకుమ పసుపుతో స్వామివారిని పూలతో పూజించి తాము కుటుంబ సభ్యులు ఎల్లవేళలా తమను కాపాడాలని అన్నివేళలా తమను దయచూపి , కాపాడాలని నాగుల చవితి నాడు నాగేంద్రుని స్మరించుకుని, అలాగే బురు గుంజు కూడా స్వామివారికి సమర్పించి పువ్వు,పడగలతో స్వామివారిని ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని ఎల్లవేళలా చల్లగా చల్లగా ఉండేలా దీవించాలని వేడుకుంటారు.

పేలుడు ఘటనలో బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

ఏలూరు,రాయల్ జర్నలిజం, నవంబర్ 05:దీపా వళి పండుగ రోజు ఏలూరు తూర్పువీధిలో జరిగిన అనుకోని దుర్ఘటనలో గాయాలపాలై బాధితులుగా మారిన ఆరుగురికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగవారం నిర్వహించిన కార్యక్రమంలో తూర్పువీధి పేలుడు ఘటనలో బాధితులకు పార్టీ ప్రకటించిన ఆర్థికసాయాన్ని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అందించారు. బాధితులకు ధైర్యం చెప్పారు. బాధితులు గోపిశెట్టి సురేష్, కె. సత్యనారాయణ, కురుళ్ళ శ్రీనివాస్, ఎస్‌కె ఖాదర్, దేవరకోండ సతీష్, ఎండీ ఖాన్‌లు కొలుకున్న అనంతరం ఎమ్మెల్యే చంటిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరికీ 20వేల రూపాయల ఆర్థికసా యాన్ని ఎమ్మెల్యే చంటి అందించారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ దీపావళి రోజు జరిగిన ఘటన అత్యంత బాధాకరమన్నారు. ఘటనలో గాయాలపాలైన వారికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచిందన్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందిం చడంతో

పాటూ, వారికి ఆర్థిక భరోసాను కూడా ప్రకటించిందన్నారు. అందులో భాగంగానే గాయపడిన వారికి ఒక్కొక్కరికి 20వేల రూపాయల ఆర్థికసాయం అందించామని, అందు లో ఒకరి కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో అవుట్ సోర్సిం గ్ ఉద్యోగం కల్పించేందుకు కూడా ఆలోచన చేస్తామని ఎమ్మెల్యే చంటి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఈడా మాజీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, పోలమరశెట్టి గోపాలకృష్ణ,మోతికి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ టెన్త్ విద్యార్థులకు అలర్ట్.. పబ్లిక్ పరీక్షల ఫీజు గడువు పెంపు! ఎప్పటి వరకంటే

అమరావతి : 2024-25 విద్యా సంవత్సరానికి వచ్చే ఏడాది మార్చిలో జరుగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఫీజు చెల్లింపు ప్రక్రియ కొనసాగుతుంది. అక్టోబర్ 28వ తేదీ నుంచి ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఫీజు చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైంది. నవంబరు 11వ తేదీలోపు ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా చెల్లించవచ్చని డైరెక్టర్ దేవానందరెడ్డి తెలిపారు. తాజాగా ఆ గడువును పొడిగించినట్లు ఎస్ఎస్సీ పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానందరెడ్డి మరో ప్రకటనలో తెలిపారు. తాజా సవరణ మేరకు 2024-25 విద్యా సంవత్సరంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు నవంబర్ 18వ తేదీ వరకు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఫీజు చెల్లించవచ్చని తెలిపారు. రూ.50 ఆలస్య రుసుంతో నవంబర్ 25 వరకు, రూ.200 ఆలస్య రుసుంతో డిసెంబర్ 3 వరకు, రూ.500 ఆలస్య ఫీజుతో డిసెంబర్ 10వ తేదీ వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు. అధికారిక వెబ్‌సైట్ లో స్కూల్ లాగిన్‌లో విద్యార్థుల ఫీజు చెల్లించాలని డైరెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఆయా పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు తమ ప్రధానోపాధ్యాయులకు పరీక్ష ఫీజు చెల్లిస్తే.. వారు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లిస్తారు. నామినల్ రోల్స్ సమర్పించేందుకు, ఫీజు చెల్లింపునకు మార్గదర్శకాలను అనుసరించాలని తెలిపారు. ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్) ఐడీతో పోల్చి విద్యార్థి నామినల్ రోల్స్‌లో మార్పులు చేసేందుకు హాల్‌టికెట్ జారీకి ముందు ఎడిట్ అవకాశం కల్పిస్తామని డైరెక్టర్ దేవానందరెడ్డి వివరించారు. పదో తరగతిలో అన్ని సబ్జెక్టులకు/ మూడు సబ్జెక్టులకు మించి అయితే రూ.125 చెల్లించాలి. మూడు సబ్జెక్టుల వరకు రూ.110 చెల్లించాలి. నోటిఫికేషనల్ విద్యార్థులు అదనంగా మరో రూ.60, నిర్ణీత వయసు కంటే తక్కువ ఉన్నవారు రూ.300, మైగ్రేషన్ సర్టిఫికెట్‌కు రూ.80 చెల్సించవల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

ఏపీ టెట్ 2024 ఫలితాల్లో మెరిసిన యువతి.. 150కి 150 మార్కులు

ఏపీ జులై సెషన్ టెట్ ఫలితాలు సోమవారం విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ఫలితాల్లో విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన కొండ్రు అశ్విని నూరు శాతం మార్కులు సాధించారు. పేపర్ 1ఏ (ఎస్జీటీ)లో ఆమెకు 150 మార్కులకు 150 మార్కులు వచ్చాయి. దీంతో టెట్ వెయిటేజీ మార్కులు 20కి 20 సాధించినట్లైంది. 2014-16 మధ్య డైట్ పూర్తి చేసిన ఆమె డీఎస్సీ సాధించాలన్నదే తన లక్ష్యమని చెబుతుంది. తల్లిదండ్రులు వెంకటలక్ష్మి, కె.శంకరరావు ప్రోత్సాహంతో టెట్ ఫుల్ సాధించగలిగానని ఆమె తెలిపారు.

'మహా' పోరు.. మాజీ సీఎం కుమార్తెపై 25మంది పోటీ

ముంబయి: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమరానికి నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. మాజీ సీఎం, భాజపా రాజ్యసభ సభ్యుడు అశోక్ చవాన్ కుమార్తె శ్రీజయ చవాన్ బరిలో ఉన్న భోకర్ సీటు నుంచి 25మంది పోటీలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ స్థానానికి మొత్తంగా 140మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా.. వీరిలో 115మంది ఉపసంహరించుకున్నారు. దీంతో ప్రస్తుతం 25మంది బరిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ సీటు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా తిరుపతి కదమ్, భాజపా తరపున మాజీ సీఎం కుమార్తె పోటీ చేస్తుండటంతో పోరు ఆసక్తికరంగా మారింది.25మంది పోటీలో ఉండటంతో భోకర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల కోసం ప్రతి బూత్‌లో రెండు బ్యాలెట్ యూనిట్లను ఉంచుతామని అధికారులు వెల్లడించారు. అలాగే, 33 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్న నాందేడ్ నార్త్ నియోజక వర్గంలో ఒక్కో బూత్‌లో మూడు బ్యాలెట్ యూనిట్ల చొప్పున ఉంచుతామని తెలిపారు. నాందేడ్ సీటు నుంచి 19మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు చెప్పారు.మరోవైపు, బీడ్ అసెంబ్లీ సీటు నుంచి మాజీ మంత్రి జయదత్త క్షీర్‌సాగర్ నామినేషన్ ఉపసంహరించుకున్నారు. తన కుటుంబ సభ్యుడు యోగేశ్ క్షీర్‌సాగర్ ఎన్సీపీ టికెట్‌పై పోటీ చేస్తుండటంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే, ఎన్సీపీ (ఎస్‌పీ) నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే సందీప్ క్షీర్‌సాగర్ మరోసారి బరిలో నిలిచారు. ఇకపోతే, ధారశివ్‌లోని పరండా సీటులో శివసేన (యూబీటీ) అభ్యర్థి రంజిత్ పాటిల్ తన నామినేషన్‌ను వెనక్కి తీసుకోవడంతో ఇక్కడ ఎన్సీపీ (ఎస్‌పీ) అభ్యర్థి రాహుల్ మోతె.. శివసేన (శిందే) అభ్యర్థి తానాజీ సావంత్‌ల మధ్య ప్రధానంగా పోటీ జరగనుంది.

న్యాయవ్యవస్థ స్వతంత్రత అంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం కాదు: సీజేఐ

అమరావతి : నవంబర్ 10న పదవీ విరమణ చేయబోతున్న భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ మాట్లాడుతూ, న్యాయవ్యవస్థ స్వతంత్రత అంటే ఎల్లప్పుడూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం కాదని అన్నారు.కేసులపై నిర్ణయాలు తీసుకునే విషయంలో న్యాయమూర్తులను విశ్వసిం చాలని ప్రజలను కోరారు.ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి ప్రసంగిస్తూ, తాను ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని కొట్టివేసి, కేంద్రానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చినప్పుడు, తనను "చాలా స్వతంత్రుడు" అని పిలిచారని అన్నారు.మీరు ఎలక్టోరల్ బాండ్లను నిర్ణయించినప్పు డు, మీరు చాలా స్వతంత్రంగా ఉంటారు, కానీ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తే, మీరు స్వతంత్రులు కాదు.. అది స్వతంత్రతకు నా నిర్వచనం కాదు.ఫిబ్రవరి 15న, సుప్రీంకోర్టు ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని "రాజ్యాంగ విరుద్ధం"గా పేర్కొంటూ దానిని కొట్టివేసింది. ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవ నిర్ణయంలో, 2018లో ప్రారంభమైనప్పటి నుండి పరిశీలనలో ఉన్న రాజకీయ నిధుల వివాదాస్పద పద్ధతికి ముగింపు పలికింది.ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, సాంప్రదాయకంగా, న్యాయవ్యవస్థ స్వాతంత్రం కార్యనిర్వాహక నుండి స్వతంత్రంగా నిర్వచించబడింది. కానీ న్యాయ స్వాతంత్రం విషయంలో అది మాత్రమే కాదు.ముఖ్యంగా సోషల్ మీడియా రాకతో.. ఆసక్తి సమూహాలు, ఒత్తిడి సమూహాలు అనుకూలమైన నిర్ణయాల కోసం న్యాయస్థానాలపై ఒత్తిడి తెచ్చేందుకు ఎలక్ట్రానిక్ మీడియాను ఉపయోగించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆయన తెలిపారు. న్యాయమూర్తులు తమకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే ఈ ఒత్తిడి గ్రూపులు చాలా మంది న్యాయవ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరిస్తారని ఆయన అన్నారు."'మీరు నాకు అనుకూలంగా నిర్ణయం తీసుకోకపోతే, మీరు స్వతంత్రులు కాదు', అదే నాకు అభ్యంతరం. స్వతంత్రంగా ఉండాలంటే, న్యాయమూర్తికి వారి మనస్సాక్షి ఏమి చెబుతుందో నిర్ణయించే స్వతంత్రం ఉండాలి. వాస్తవానికి, మనస్సాక్షి, ఇది చట్టం మరియు రాజ్యాంగం ద్వారా మార్గనిర్దేశం చేయబ డింది.""తీర్పు ఎవరికి అనుకూలంగా వచ్చినప్పటికీ, న్యాయం యొక్క సమతుల్యత ఎక్కడ ఉందో వారు భావించే విధంగా నిర్ణయించుకునే స్వేచ్ఛను ప్రజలు న్యాయమూర్తులకు ఇవ్వాలని" ప్రధాన న్యాయమూర్తి అన్నారు."ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెళ్లవలసిన కేసులు, మేము ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నాము. కానీ చట్టం ప్రకారం ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు రావాలంటే, మీరు చట్టానికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలి. ఆ సందేశం అంతటా వెళ్లాలి. స్థిరమైన మరియు శక్తివంతమైన న్యాయవ్యవస్థ ఉనికికి కీలకం."

అమెరికాలో ఎన్నికలు.. భారత్‌లో హడావిడి.. ట్రంప్ , కమలాహారిస్ గెలుపు కోసం పోటాపోటీగా పూజలు

అమరావతి : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్, కమలా హారిస్‌ల మధ్య నువ్వా ? నేనా అన్న రీతిలో పోటీ ఉంది. ఇద్దరి గెలుపు కోసం భారత్‌లో ఇద్దరి అభిమానులు పోటాపోటీగా పూజలు , యాగాలు చేస్తున్నారు.మరికొన్ని గంటల్లో అమెరికా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ప్రారంభమవుతుంది. ఎక్కడో అమెరికాలో ఎన్నికలు జరుగు తుంటే భారత్‌లో హడావుడి ఎక్కువయ్యింది. ట్రంప్ గెలవా లని ఆయన అభిమానులు , కమలా హారిస్ గెలవాలని ఆమె అభిమాను లు పోటాపోటీగా పూజలు , యాగాలు చేస్తున్నారు. ఢిల్లీలో మహా మండలేశ్వర స్వామి వేదమూర్తీనంద సరస్వతి ఆధ్వర్యంలో ట్రంప్ గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేశారు. యాగం కూడా నిర్వహించారు.డొనాల్డ్ ట్రంప్ భారత్‌కు ఆప్తుడని , హిందువులకు ఆయనతో ఎంతో మేలు జరుగుతుందని మహా మండలేశ్వర స్వామి చెబుతున్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడిని ట్రంప్ ఖండించడమే ఇందుకు నిదర్శనమని చెబుతున్నారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ప్రపంచమంతా ఆర్థికాభివృద్ధి వేగంగా జరిగిందని , ఇప్పుడు యుద్ధాలతో తల్లడిల్లుతోందన్నాడు.డొనాల్డ్ ట్రంప్ కోసం మేము యజ్ఞం చేస్తున్నాం.. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి జరిగితే ప్రపంచదేశాలు ఖండించలేదు.. ఒక ట్రంప్ మాత్రమే దాడులను ఖండించారు. అంతేకాకుండా హిందువులకు పూర్తి రక్షణ కల్పిస్తామని చెప్పారు. బంగ్లాదేశ్‌పై కఠినచర్యలు తీసుకుంటామని అన్నారు. ట్రంప్ 2016లో అమెరికా అధ్యక్షుడైనప్పుడు 2021 వరకు ప్రపంచమంతా ఆర్థికాభివృద్ధి జరిగింది. ప్రపంచమంతా శాంతి నెలకొంది. ట్రంప్ గద్దె దిగగానే ప్రపంచమంతా యుద్ధాలతో తల్లడిల్లిపోతోంది.కమల హారిస్ తీరును తప్పుపట్టారు మహా మండలేశ్వర స్వామి. హిందువులపై దాడులను ఆమె ఒక్కసారి కూడా ఖండించలేదన్నారు. అందుకే ట్రంప్‌కు మద్దతిస్తునట్టు తెలిపారు. మరోవైపు తమిళనాడు లోని కమలా హారిస్ పూర్వీకుల గ్రామంలో కూడా ఆలయాల్లో ఆమె మద్దతుదారులు ప్రత్యేక పూజలు చేశారు. తులసిందపురం ఆలయంలో కమలహారిస్ గెలవాలని పూజలు నిర్వహించారు.కమలా హారిస్ పూర్వీకులు తులసిం దపురంకు చెందినవాళ్లే.. ఈ ఊరుతో ఆమెకు ఎంతో అనుబంధం ఉంది. కమలా హారిస్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలవాలని ఊరంతా కోరుకుంటోంది. ఆమె రెండుసార్లు ఇక్కడికి వచ్చారు. గ్రామం లోని చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఆమె విజయాన్ని కాంక్షిస్తున్నారు.తమిళనాడు లోని తులసిందపురంలో మాత్రమే కాదు మధురై లాంటి నగరాల్లో కూడా కమలా హారిస్ విజయం కోసం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కమలా హారిస్ ఫోటోలు , బ్యానర్లను పెట్టి ఈ పూజలు నిర్వహిస్తున్నారు.

పవన్ కల్యాణ్ కప్పట్రాళ్ల ప్రాంతాన్ని కూడా సందర్శించాలి

అమరావతి : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కప్పట్రాళ్ల ప్రాంతాన్ని కూడా సందర్శించాలని సూచించారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ.. కర్నూలులో మీడియాతో మాట్లాడిన ఆయన.కప్పట్రాళ్ల వద్ద యురేనియం కోసం 11 ఎకరాల్లో 68 బోర్లు వేయడానికి సిద్ధం చేస్తున్నారు.. పులివెందుల, ఆళ్లగడ్డలో యురేనియంపై టీడీపీ, సీపీఐ కలసి వ్యతిరేకించాం.. కానీ, అధికారంలోకి వచ్చాక ఇప్పుడు యురేనియం తవ్వకలుచేస్తే ఎలా? అని ప్రశ్నించారు.. అందుకే ఈ ప్రాంతాన్ని పవన్ పరిశీలించాలని సలహా ఇచ్చారు.. ఇక, బెదిరింపుల ద్వారా యురేనియం కి వ్యతిరేకంగా ఆందోళనలు ఆపాలని ప్రయత్నిస్తే ఉద్యమాలు ఆగవు అని హెచ్చరించారు రామకృష్ణ.కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి ప్రజాలపై భారం మోపుతుంది.. పెద్ద కంపెనీలకు దోచి పెట్టడానికి విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నారు.. ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పారు అని గుర్తుచేశారు రామకృష్ణ.. విజయవాడలో 7న వమాపక్షపార్టీల సమావేశం నిర్వహిస్తున్నాం.. కలసి వచ్చే పార్టీలతో ఆందోళన చేస్తాం ప్రభుత్వాన్ని నిలదీస్తాం అన్నారు. శాంతిభద్రతలు ప్రభుత్వం ఫెయిల్యూర్ అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరోక్షంగా అంగీకరించారు.. మూడేళ్ల బాలికపై కూడా అత్యాచారం చేస్తున్నారు.. హోం మంత్రి బాధ్యత తీసుకోవాలని పవన్ అంటున్నారు.. హోం మంత్రి అనిత చెప్పడం విడ్డూరం.. గత ప్రభుత్వ నిర్వాకమే అత్యాచారాలు అని హోం మంత్రి చెప్పారని దుయ్యబట్టారు.. నిర్వీర్యమైన పోలీస్ వ్యవస్థను పట్టాలెక్కించడానికి కూటమి ప్రభుత్వం ఏంచేసింది? అని ప్రశ్నించారు. డీఎస్పీ, సీఐ, ఎస్ఐలపోస్టింగ్ కి లక్షలు వసూలు చేస్తున్నారు.. గోదావరి జిల్లాలో సీఐ పోస్టింగ్ కి 50 లక్షలు తీసుకున్నారట అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. 26 జిల్లాలో ఎవరు ఎంత వసూలు చేశారో నివేదిక తెప్పించుకోండి.. గోదావరి జిల్లాల్లో ఎక్కువగా పోస్టింగ్ కి వసూలు చేశారు.. జగన్ ఒక రకంగా నిర్వీర్యం చేస్తే మీరు మరో రకంగా నిర్వీర్యం చేస్తున్నారు అంటూ ఆరోపణలు గుప్పించారు సీపీఐ ఏపీ కార్యదర్శి రామకృష్ణ.

రైల్వే పట్టాలపై సోలార్ ప్యానెల్స్ వేయడానికి సిద్ధమైన దేశం.. దీని వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసా ?

అమరావతి : ప్రపంచం ఇప్పుడు విద్యుత్ ఉత్పత్తి కోసం గ్రీన్ ఎనర్జీ వైపు కదులుతోంది. ముఖ్యంగా సోలార్ ప్యానెల్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రయత్నం ఇప్పుడు మరింత ముమ్మరంగా కొనసాగుతోంది.ఇప్పటి వరకు ఖాళీ స్థలాలు, పైకప్పులు, పొలాలు సోలార్ ప్లాంట్‌ల ఏర్పాటుకు ఉపయోగిం చేవారు.. కానీ ఇప్పుడు రూట్ మారింది. త్వరలోనే రైల్వే ట్రాక్‌లపై సోలార్ ప్యానెల్లు వేయడం గురించి ఓ దేశం ప్రయత్నిస్తోంది. ఆ దేశం గురించి.. ఆ ఏర్పాట్ల గురించి ఈ వార్తలో ఈరోజు వివరంగా చెప్పుకుందాం.

ఏ దేశం ఇలా చేస్తోంది

ప్రపంచంలోనే తొలిసారిగా స్విట్జర్లాండ్ ఇలాంటి పని చేయబోతోంది. రైల్వే ట్రాక్‌లపై కార్పెట్ వంటి సోలార్ ప్యానెల్లను వేయాలని స్విట్జర్లాండ్ నిర్ణయించింది. స్విస్ స్టార్ట్-అప్ సన్-వెజ్ న్యూచాటెల్ పశ్చిమ ఖండంలో మూడేళ్ల పైలట్ ప్రాజెక్ట్ కోసం గ్రీన్ సిగ్నల్ ఇవ్వబడింది. దీని పని 2025లో ప్రారంభమ వుతుంది.

దాని ప్రయోజనాలు ఏమిటి?: స్విట్జర్లాండ్‌లోని రైల్వే ట్రాక్‌లపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసే ప్రణాళిక స్విట్జర్లాండ్ ఇంధన అవసరాలను తీర్చడంలో సహాయపడటమే కాకుండా పర్యావరణ పరిరక్షణ.. ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుంది. కేవలం రైల్వే ట్రాక్‌లపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్స్‌తో ఏటా వేల మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అంతే కాకుండా రైల్వే ట్రాక్‌లపై సోలార్ ప్యానెల్స్ వేయడం వల్ల భూ వినియోగం కూడా తగ్గుతుంది.

రైలు ఛార్జీలు కూడా తగ్గవచ్చు

ఇది కాకుండా, రైల్వే ట్రాక్‌లపై సోలార్ ప్యానెల్స్ వేయడం వల్ల రవాణా రంగంశక్తి సామర్థ్యం మెరుగుపడుతుంది. ఇది రైల్వేలకు సౌరశక్తిని ఉత్పత్తి చేయడమే కాకుండా, రైళ్ల నిర్వహణ ఖర్చును కూడా తగ్గించవచ్చు. ఇది జరిగితే, ఇది ప్రయాణీకుల ఛార్జీలను కూడా తగ్గించే అవకా శం ఉంది, దీని కారణంగా ఎక్కువ మంది ప్రజలు రైల్వే ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వగలరు.

భారతదేశంలో ఏమి జరుగుతోంది

స్విట్జర్లాండ్‌లో రైల్వే ట్రాక్‌పై సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేయాలనే చర్చ జరుగుతోంది. అదే సమయంలో, భారతదేశంలోని రైల్వే కోచ్‌లపై సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేయాలనే చర్చ జరుగుతోంది. ఉత్తర రైల్వే కూడా తన ట్రయల్‌ను పూర్తి చేసింది. వాస్తవానికి, కోచ్ లోపల అమర్చిన ఫ్యాన్లు, బల్బులకు విద్యుత్తును ఈ సోలార్ ప్యానెల్ల నుండి అందించాలని రైల్వే కోరుతోంది. ఉత్తర రైల్వేతో పాటు ఇతర జోన్లు కూడా దీనిపై కసరత్తు చేస్తున్నాయి. అంతా సవ్యంగా జరిగితే 2025లో దీనికి సంబంధించిన పనులు ప్రారంభమవుతాయి.

నల్లమల ఒడిలో అద్భుత ద్వీపం

అమరావతి : దేశంలోనే ఎంతో పేరెన్నిక గల నల్లమల అడవులు. ఈ అడవుల్లోనే తెలంగాణకు మరో ఊటీగా అమరగిరి ప్రాచుర్యం పొందుతుంది. నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండల కేంద్రానికి తూర్పు దశన ఏడు కిలో మీటర్ల దూరంలో కృష్ణా నది ఒడ్డున అమరగిరి గ్రామం ఉంది.దట్టమైన నల్లమల అడవులు, కొండల మధ్య గలగల పారుతూ పొంగి ప్రవహిస్తున్న కృష్ణానది కి ఇరువైపుల చుట్టూ ఎత్తైన కొండలు, ఆకుపచ్చ చీరాల విరబూసిన మహావృక్షాలు, వాటి సరసన వన్యప్రాణులు సంచరిస్తుంటాయి. ప్రకృతి అందాలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో కృష్ణమ్మ ఒడిలో అద్భుతంగా ఉండే ద్వీపకల్పాలు. అవే తెలంగాణకు మరో ఊటీని తలపించేలా ఉన్న చీమల తిప్ప, అమరగిరి ద్వీపకల్పాలు పర్యాటకుల హృదయాలను ఇంతగానో కట్టిపడేస్తాయి. ఆ పచ్చని ప్రకృతి అందాలు కళ్లకు విందుగా ఉంటాయి. ఎంత చూసినా తరగని గనిలా..ఈ నల్లమల అడవుల గుండా సెలయేరులా పారే కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది. ఈ చూడ చక్కని ప్రకృతి అందాలతో ఎంతో మధురానుభూతిని కలిగిస్తుంది. కొల్లాపూర్ నుంచి ప్రత్యేకంగా అద్దెకు ప్రైవేటు వాహనాల్లో అమరగిరికి చేరుకోవాలి. అమరగిరి గ్రామానికి కుడి వైపున కృష్ణానది ఒడ్డున కొండగట్టున పురాతన ఆలయం అదే మల్లయ్య పుణ్యక్షేత్రం ఉంది. అక్కడికి మరబోటులో చేరుకోవాలి. అలాగే గ్రామం నుంచి ఎనిమిది కిలో మీటర్ల దూరం నది అలల పై మరబోటులో ప్రయాణం చేస్తూ..మార్గమధ్యంలో నది మధ్యన మహా అద్భుతంగా ద్వీపకల్పం ఉంది. అదే చీమలతిప్ప.ఈ కొండ పై గత రెండున్నర దశాబ్దాలకు పైగా నదిలో చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన 50 మత్స్యకారుల కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇక్కడి నుంచి అర కిలో మీటరు దూరంలో నదిపై ప్రయాణిస్తే.. 1200 మీటర్ల ఎత్తయిన కొండ. ఆ కొండ పైన కాకతీయుల కాలం నాటి పురాతన అంకాలమ్మ కోట ఆలయం ఉంది. ఈ కోటపై నాలువైపుల పెద్ద పెద్ద బండరాళ్ళతో కోటల నిర్మాణం, మండువేసవిలోనూ వట్టిపోకుండా ఈ కోటపై నీటి కోలను ఉండడం విశేషం. వారంలో రెండు రోజులు ఇటు ఆంధ్ర అటు తెలంగాణ ప్రాంతాలకు చెందిన జాలర్లు,మత్సకారులు, చెంచులు, అంకాలమ్మ దేవతను భక్తిశ్రద్ధలతో పోటీలు కోళ్లు బలిచి పూజిస్తారు. అటు ఆధ్యాత్మికం ప్రదేశాలు.. ఇటు పర్యాటక ప్రాంతాలుగా ఎంతగానో ఆకట్టుకుంటూ న్నాయి. అయితే తెలంగాణ పర్యాటక అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో..అమరగిరి ప్రాంతాన్ని పర్యాటక రంగంగా తీర్చిదిద్దిందు కోసం ఇటీవల ఆ శాఖ అధికారులు పర్యటించి టూరిస్ట్ డెవలప్మెంట్ కోసం ప్రతిపాదనలను సిద్ధం చేసి మంజూరు కోసం ప్రభుత్వానికి ఆ శాఖ అధికారులు పంపిన విషయం విధితమే.

అంగన్ వాడీలకు శుభవార్త చెప్పిన మంత్రి సీతక్క..!

హైదరాబాద్ : పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అంగన్ వాడీలకు శుభవార్త చెప్పారు. అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లకు బహుమతులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 35,700 అంగన్ వాడీ కేంద్రాల్లోపని చేస్తున్న టీచర్లు, హెల్పర్లకు ఒక్కొక్కరికి రెండు చీరల చొప్పున పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.ఈ మేరకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో అధికారులతో సీతక్క సమీక్ష నిర్వహించారు. క్వాలిటీ చీరలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంగన్ వాడీ సిబ్బందికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.అమ్మలాగా చిన్నారుల భవిష్యత్‌ను తీర్చిదిద్దుతున్న అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లను కొనియాడారు. ఆర్థిక సమస్యలతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి వివరించారు. అయినప్పటికీ అంగన్ వాడీ సమస్యలన్నిటికీ పరిష్కారం చూపిస్తామని పేర్కొన్నారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ సాంకేతిక సమస్యలతో ఆలస్యం అయ్యాయని ఎవరు బాధ పడాల్సి అవసరం లేదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పై పది రోజుల్లో జీవో వస్తుందని ప్రకటించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్ వాడీ కేంద్రాలకు సొంత బిల్డింగ్ లు నిర్మిస్తామని తెలిపారు.అంగన్ వాడీలకు ఉచిత విద్యుత్‌ను ఇస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. తెలంగాణలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తామని వివరించారు. 16 ఏళ్ల తర్వాత పాఠశాల, వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలు, ఏడేళ్ల తర్వాత డైట్ ఛార్జీలను 40% పెంచినట్లు మంత్రి గుర్తు చేశారు.అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులందరికీ విద్యను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొం దిస్తుందని పేర్కొన్నారు. విద్యావేత్తలు ఉంటే కుటుంబం, గ్రామం, సమాజం అభివృద్ధి బాటలో పయనిస్తుందని చెప్పారు.వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకుని, ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని గుర్తు చేస్తు న్నారు. గిరిజన విద్యార్థులను అన్ని రకాలుగా ప్రోత్సహి స్తామన్నారు. తాను ఏ శాఖలో ఉన్నా తన మనసు గిరిజన సంక్షేమం పరితపిస్తుందని పేర్కొన్నారు. తన ప్రాణం ఆదివాసీ, గిరిజనులు, చెంచుల గురించి కొట్టుకుంటుందని వివరించారు. ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు సంపాదించిన పలువురు విద్యార్థులకు మంత్రి సీతక్క ల్యాప్ టాప్‌లు అందజేశారు.

పవన్ కల్యాణ్ తమలో భాగమే..ఎందుకు ఆగ్రహంగా ఉన్నారో తెలుసు..హోంమంత్రి అనిత రియాక్షన్

అమరావతి : రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచార ఘటనలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్‌గా స్పందించారు. క్రిమినల్స్‌కు కులం, మతం అనేవి ఉండవని పోలీసులకు ఎన్నిసార్లు చెప్పాలని ఫైరయ్యారు.సోమవారం పిఠాపురం పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్.. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యాచారాలకు పాల్పడిన కేసుల్లో నిందితుల్ని అరెస్ట్ చేయడంలో కులం అడ్డొస్తోందా ? నేరానికి పాల్పడిన వ్యక్తులను కులం చూసి వదిలేయాలని ఏ చట్టం చెబుతోందని ప్రశ్నించారు. నిందితుల్లో తమ బంధువులున్నా సరే.. వాళ్లని మడతపెట్టి కొట్టాలన్నారు.నేరం చేసిన వారు బయట తిరుగుతుంటే.. అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. ఎస్పీలు, అధికారులు..రాష్ట్రంలో శాంతి భద్రతలు ముఖ్యమన్న విషయం గుర్తుంచు కోవాలన్నారు. హోంమంత్రి అనిత రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలకు బాధ్యత వహించాలని సూచించారు. హోంశాఖ కూడా తానే తీసుకోవాల్సిందన్న పవన్.. తానే హోంమంత్రిని అయ్యుంటే పరిస్థితి మరోలా ఉండేదన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి భావ ప్రకటన స్వేచ్ఛ అంటున్నారని, అధికారంలో ఉన్నాం కాబట్టే సైలెంట్ గా ఉంటున్నామని, లేదంటే తామేంటో చూపించేవారమని సంచలన వ్యాఖ్యలు చేశారు.తమది ప్రతీకార ప్రభుత్వం కాదు.. అలాగని చేతకాని ప్రభుత్వం కూడా కాదన్నారు. తామెవ్వరినీ వెనకేసుకు రావడం లేదని, పోలీసులు, అధికారులు కూడా నిందితుల్ని వెనకేసుకు రాకుండా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ఏపీలో లా అండ్ అర్డర్ పరిస్థితి ఎలా ఉందో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను చూస్తేనే అర్థం అవుతోందని వైసీపీ నేతలు విమర్శలు గుప్పించారు. ఇటు కొందరు మంత్రులతో పాటు, కూటమి నేతలు సైతం పవన్‌కు చేసిన వ్యాఖ్యలను సమర్థించారు. దీంతో కూటమి ప్రభుత్వం ఇరకాటంలో పడ్డట్టు అయింది. తాజాగా పవన్ తనపై చేసిన వ్యాఖ్యలపై హోంమంత్రి అనిత స్పందించారు.పవన్ కల్యాణ్ అన్న దాంట్లో తప్పేమీ లేదు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై సీఎం చంద్రబాబు, నేను పోలీసులు ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. తమలో పవన్ కల్యాణ్ కూడా భాగమే. ఆయనకు అన్ని విషయాలు తెలుసు కాబట్టే మాట్లాడారు. పవన్ కల్యాణ్ మాట్లాడిన దానికి కారణాలు వెతకాల్సిన అవసరం లేదు. ఆయన ఏ కేసు విషయంలో ఆగ్రహంగా ఉన్నారో నాకు తెలుసు. త్వరలోనే ఆయనతో మాట్లాడతా. పిఠాపురం సభలో మాట్లాడిన దానిలో ఎలాంటి రాజకీయ కోణం లేదని నాకు తెలుసంటూ పవన్ తనపై చేసిన వ్యాఖ్యలపై హోంమంత్రి అనిత వివరణ ఇచ్చారు.

హమ్మయ్య.. శ్రీవారి భక్తులకు రిలీఫ్.. బిగ్ ప్లాన్ సిద్ధం చేసిన టీటీడీ

అమరావతి : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం క్షణం పాటు కలిగితే చాలన్నది కోట్లాది మంది భక్తుల ఆశ. ఇందులో భాగంగానే దేశంలోని నలు మూలలా ఉన్న శ్రీవారి భక్తులు తిరుమలకు వస్తారు.సంపన్నుడి నుంచి సామాన్యుడి దాకా తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య నిత్యం లక్షల్లో ఉంటుంది. ఈ నేపథ్యంలో క్యూలైన్ మేనేజ్మెంట్ విషయంలో కొత్త కొత్త ఆలోచనలు చేస్తోంది టీటీడీ. ఎక్కువ మంది సామాన్య భక్తులకు వెంకన్న దర్శనం కల్పించాలని తపిస్తోంది. ఇందులో భాగంగానే రెండు రోజుల్లో 1,72,565 మందికి శ్రీవారి దర్శనం కల్పించినట్లు టిటిడి పేర్కొంది.శ్రీవారి దర్శనాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేసే ప్రయత్నం చేసినట్లు కొత్త విధానాన్ని తెరమీదికి తెచ్చింది. వారాంతపు రోజుల్లో శని, ఆదివారాల్లో అత్యధిక మంది భక్తులకు శ్రీవారిని దర్శించుకునేలా టీటీడీ చర్యలు చేపట్టినట్లు ప్రకటన విడుదల చేసింది. ఈ నేపథ్యంలో గత శని, ఆదివారాల్లో 1,72,565 మందికి టీటీడీ శ్రీవారి దర్శనం కల్పించగా శనివారం 88,076 మంది, ఆదివారం 84,489 మంది భక్తులు స్వామి వారిని దర్శించుకునే అవకాశం కల్పించింది. ఇందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది.నారాయణగిరి షెడ్ల వద్ద ఏర్పాటు చేసిన సర్వీస్ లైన్ ను భక్తులకు అందుబాటులోకి తెచ్చింది. సర్వీస్ లైన్ ద్వారా క్యూలైన్ లో వేచి ఉండే సమయం తగ్గించింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లు, నారాయణగిరి షెడ్లు నిండిపోయాక భక్తులను ఆలయం బయట కిలోమీటర్ల కొద్ది క్యూ లైన్ లో నడవాల్సిన పని లేకుండా సర్వీస్ లైన్ ను వినియోగించింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్, ఔటర్ క్యూలైన్లు, నారాయణగిరి షెడ్ల ను నిరంతరం పర్యవేక్షించిన టీటీడీ సిబ్బంది. శ్రీవారి సేవకుల సహకారంతో భక్తులకు క్యూలైన్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టింది. క్యూలైన్లలోని భక్తులకు అల్పాహారం, పాలు, తాగు నీటిని 24 గంటలు పంపిణీ చేసిన టీటీడీ భక్తులకు స్వామివారిని దర్శించుకు నేందుకు అన్నీ ఏర్పాట్లు చేసింది. దీంతో సర్వీస్ లైన్ సామాన్య భక్తుడికి నడక సమయాన్ని సేవ్ చేసింది. ఎక్కువ సమయం క్యూలైన్ లో ఉండకుండా శ్రీవారిని దర్శించుకునే భాగ్యం కలిగింది.గతంలోనూ వారాంతపు రోజులు, పర్వదినాల్లోనూ 90 వేలకు పైగా భక్తులు శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. తిరుమలలో రద్దీ ఉండే రోజులు, వారాంతపు సెలవు దినాలు, పర్వదినాల్లో టీటీడీ ఎక్కువమంది భక్తులకు గతంలోనూ దర్శన అవకాశం కల్పించింది. సుప్రభాతం నుంచి ఏకాంత సేవ వరకు పలు సేవలు, విఐపి సిఫారసు లేఖలు, శ్రీవాణి టికెట్స్, ప్రత్యేక ప్రవేశ దర్శనం టైం స్లాటెడ్ టోకెన్లు, సర్వదర్శనం టోకెన్లతో భక్తులు శ్రీవారిని దర్శించుకునే భక్తులు రోజుకు 90 వేల దాకా కూడా దర్శించుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇందుకు టిటిడి క్యూలైన్ మేనేజ్మెంట్ చేసింది.ఇప్పుడు సర్వీస్ లైన్ సహకారంతో రెండు రోజులకు లక్ష 70 వేల మంది భక్తులకు దర్శనం కల్పించిన టీటీడీ రెండు రోజులకు దాదాపు 1.80 లక్షల మందికి పైగానే

భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించింది. వారాంతపు రోజుల్లో ప్రోటోకాల్ మినహా సిఫారసు లేఖలను అనుమతించక పోవడం, శ్రీవాణి ట్రస్ట్ కింద టికెట్ల జారీని పరిమితం చేయడం లాంటి నిర్ణయాల ద్వారా సామాన్య భక్తులకు అదనంగా గంటన్నర నుంచి రెండు గంటల పాటు అదనపు సమయం లభించడం తో ఎక్కువమంది దర్శనం చేసుకునే అవకాశం ఏర్పడింది.ఇందులో భాగంగానే గంటకు నాలుగున్నర వేల నుంచి 5వేల మంది భక్తులు శ్రీవారిని సర్వదర్శనం చేసుకునే అవకాశం దక్కుతోంది. గత శని, ఆదివారాలు రెండు రోజులు టీటీడీ సర్వీసు లైన్ లో భక్తుల్ని అనుమతించడం ద్వారా నడక సమయం భక్తులకు కలిసి రాగా అదనంగా దాదాపు 5 నుంచి 10 వేల మంది వరకు భక్తులకు శ్రీవారిని సర్వ దర్శనం చేసుకునే అవకాశం కలిగింది.

పవన్ మాటలు కరెక్ట్-సమర్థించిన రోజా-చంద్రబాబునూ అడగాలని సూచన..!

అమరావతి : ఏపీలో మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నా హోంమంత్రి నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారని తాము ఇన్నాళ్లుగా చేస్తున్న విమర్శలు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలతో నిజమని తేలిందని వైసీపీ అధికార ప్రతినిధి ఆర్కే రోజా తెలిపారు.ప్రభుత్వం ప్రజావ్య తిరేక విధానాలతో ముందుకెళ్తోందని, ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని రోజా ఆరోపిం చారు. 120 రోజుల్లో 100కు పైగా అత్యాచారాలు, హత్యలు జరిగాయని, మనం ఎక్కడున్నానమనే భయం వేస్తోందన్నారు. పాలకులు ప్రజలతో ఎన్నుకోబడితే వాగ్దానాలు నెరవేర్చాలన్న ఆలోచన ఉంటుంది, భయం ఉంటుందని, ఈవీఎంలతో గెలిస్తే ఇలాగే ఉంటుందన్నారు.మహిళ హోంమంత్రిగా ఉండి కూడా మహిళలకు రక్షణ కల్పించలేకపోతున్నారని ఆర్కే రోజా ఆరోపించారు. గతంలో జగన్ తెచ్చిన దిశ యాప్, దిశ పోలీసు స్టేషన్లను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, ఇప్పుడు పవన్ కూడా అదే చెప్పారన్నారు.తాము చెప్తే ఎగిరిన హోంమంత్రి ఇప్పుడేం సమాధానం చెప్తారని రోజా ప్రశ్నించారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై పవన్ మాటలు గమనించాలని రోజా కోరారు.హోంమంత్రీ నీ వల్ల పనిచేయడం చేతకాకపోతే నేను హోంమంత్రి పదవి తీసుకోవడానికి సిద్ధమని పవన్ చెప్పారని, తాను హోంమంత్రి అయితే యోగీ ఆదిత్యనాథ్ దాస్ లా పనిచేస్తానని హెచ్చరికలు చేశారని రోజా తెలిపారు. హోంమంత్రి విఫలమైనట్లు సహచర మంత్రే చెప్పారు కాబట్టి ఇప్పటికైనా ఆమె రాజీనామా చేయాలని రోజా డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పేరు

చెప్పి పవన్ హోంమంత్రిలా పనిచేస్తానంటున్నారని, కానీ ఆయన కాదు చంద్రబాబు హోంమంత్రిలా పనిచేయాలని రోజా సూచించారు.డీజీపీ, ఇంటెలిజెన్స్ తో పాటు అన్ని విభాగాలు చంద్రబాబు చేతిలో పెట్టుకుని విఫలమవు తున్నారు కాబట్టి చంద్రబాబును రాజీనామా చేయాలని పవన్ కోరాలన్నారు. పవన్ అప్పుడప్పుడూ కుంభకర్ణుడిలా వరదలు వచ్చినప్పుడు ఆరు రోజుల తర్వాత ప్రెస్ మీట్ పెట్టి వైసీపీని తిట్టి వెళ్తారని, పిఠాపురంలో మహిళను మానభంగం చేసి నెలన్నర అయితే పరామర్శించకుండా ఇప్పుడు వచ్చి ప్రతిపక్షంలో ఉన్నట్లు మాట్లాడుతున్నారని రోజా ఆక్షేపించారు.పవన్, చంద్రబాబు, హోంమంత్రి విఫలమయ్యారని, రాష్ట్రంలో పోలీసులను తిట్టడం ఫ్యాషన్ గా పెట్టుకున్నారన్నారని రోజా ఆరోపించారు. మీరు కరెక్ట్ గా ఉంటే పోలీసులు ఎందుకు పనిచేయరని ప్రశ్నించారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు పోలీసులు సక్రమంగా పనిచేశారని, మీకు కావాల్సిన వాళ్లను నియమించుకున్నప్పుడు వారితో పనిచేయి ంచుకునే బాధ్యత లేదా అని ప్రశ్నించారు. మీ మాట విని పనిచేయని పోలీసుల్ని ఎందుకు సస్పెండ్ చేయడం లేదని వారిని రోజా ప్రశ్నించారు.ప్రజాప్రతినిధి అయి ఉండి ప్రజల్ని, మహిళల్ని కాపాడాల్సిన బాధ్యత ఎలా ఉందో, అధికారులకూ అలాగే ఉంటు ందని రోజా గుర్తుచేశారు. చెప్పినా పనిచేయని వారిని ఉంచుకుని ఎందుకు వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని రోజా ప్రశ్నించారు. అధికారులతో పనిచేయించాల్సిన బాధ్యత సీఎం, డీసీఎంలకు ఉందని, ఇతరులపై తప్పు నెట్టేసి తప్పిం చుకుందామని చూడటం సరికాదన్నారు. అధికారంలో ఉన్నవారు ప్రజల్ని కాపాడాల్సిన బాధ్యత, సంక్షేమం చూడాల్సిన బాధ్యత, అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఉంటుందన్నారు.నన్ను చూసి జనం ఓట్లేశారు, జగన్ ను పడగొట్టానని చెప్పుకుంటున్న పవన్.. వరదల్లో పిఠాపురం మునిగిపోతే షూటింగ్ చేసుకుంటూ ఉన్నారు తప్ప ఏం చేశారని ప్రశ్నించారు. పిఠాపురంలో నెలన్నర క్రితం టీడీపీ నేత అమ్మా యిని రేప్ చేస్తే ఏం చేశారని పవన్ ను రోజా ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా, పార్టీ అధినేతగా పవన్ విఫలమయ్యారని, కానిస్టేబుల్ ను కూడా పెట్టుకోలేని అనితపై తోసేస్తే జనం పిచ్చోళ్లు కాదన్నారు. ఎవరో ఒకరిని బలి బశువును చేయడానికి, డైవర్షన్ పాలిటిక్స్ చేయడానికి మీరు ప్రయత్నిస్తే జనం నమ్మరన్నారు. ముందు మీరు విఫలమయ్యారనే విషయం తెలుసుకుంటే జనం సురక్షితంగా ఉంటారన్నారు.

Don't Force Me To Take Home Ministry: Pawan Kalyan

Andhra Pradesh Deputy Chief Minister and Janasena supremo Paw an Kalyan burst into anger during his visit to the Pithapuram constituency over the ongoing atrocities against wo men, especially minor girls, across the state.He criticized the police department's lethargic approach to handling criminals and rapists.On the first day of his visit, Pawan Kalyan inaugurated a science lab at the Zilla Parishad High School in Gollaprolu and interacted with the public shortly afterward. During his speech, Pawan expre ssed deep disappointment over the deteriorating law and order situation in the state, even after the formation of the new government. He blamed the previous government for the poor state of affairs in the police department and issued a serious warning to all officers, urging them to avoid the laziness of the past five years and perform their duties according to the rules.Pawan questioned the police for their lack of intent in reducing the crime rate and addressing atrocities against women, accusing them of continuing the previous regime's legacy, during which 30,000 girls reportedly went missing. Directly addressing the police department for sparing criminals who have issued death threats to the Chief Minister, Pawan also called on Home Minister Anitha to take responsibility for the ongoing crimes in the state.'If the situation continues like this, I may need to take charge as Home Minister,' said Pawan Kalyan, warning against forcing such a situation, as it could lead to greater repercussions. He emphasized that criminals have no caste, creed, or religion, and should be dealt with according to the law without any hesitation. 'Why are you hesitating to arrest the criminal who raped a three-year-old girl just because of his caste?' he questioned.Citing the example of Uttar Pradesh Chief Minister Yogi Adityanath's government, which has taken a hard stance on criminals, Pawan stated that such practices might become necessary if these atrocities do not stop.

Muslim Women Openly Support Waqf Board Amendment Bill, Present Their Views at JPC Meeting

Muslim women's grou ps, along with several other organizations, have openly supported the Waqf Board Amend ment Bill by presenting their views before the Joint Parlia mentary Commit tee (JPC).The meeting was chaired by BJP MP Jagdam bika Pal. Notably, this is the first time a women's group has been invited to the JPC, which included a group of intellectual Muslim women led by Shalini Ali.Concerns Raised About the Waqf Board's Functioning The women's group raised serious questions about the functioning of the Waqf Board, alleging that it plays no positive role in social welfare. They urged the Waqf Board to clarify the support it provides specifically for orphans, widows, and divorced women.

Corruption Issues Highlighted

Meanwhile, Kari Abrar Jamal, representing Jamiat Himayat-ul-Islam, expressed concerns about corruption within the Waqf Board and its role in social welfare. He suggested that the management system of the Waqf Board should be improved by placing oversight responsibilities in the hands of district collectors.

Shia Muslim Leaders Also Present Their Views

The meeting also featured Shia Muslim leaders led by Maulana Kokab Mujtaba, who emphasized that since the passage of the Waqf Act in 1954, the integrity of waqf properties has been compromised. Mujtaba appealed to the government to take stringent measures to protect waqf assets.Diverse Suggestions from Various Organiza tionsRepresentatives from the World Peace Council also expressed their support for the proposed bill, while other groups suggested limiting the role of collectors in Waqf matters. The Jamaat-e-Islami Hind voiced strong opposition to the bill, arguing that the existing law is sufficient for handling Waqf issues and that there is no need for new legislation.Thus, the discourse surrounding the Waqf Board Amen dment Bill reflects a range of opinions among various organizations, indicating the necessity for new directions in the management of waqf properties and improvements in social welfare.

India Must Not Underestimate The Intent Of The RSS

Is India heading for a historical accident? It's a troubling thought. It upsets me no end and I pray that it should not happen but I dread saying that unfortunately the country is moving in that direction at a rapid pace.If people thought that after the 2024 general elections the BJP would carry out a course correction and would desist from a divisive and communal agenda, then they all were living in a fool's paradise. The Narendra Modi government that tried to popularise 'Sabka Sath, Sabka Vikas aur Sabka Prayas' has swiftly moved towards 'Batenge toh Katenge', after the elections. Not that I ever believed that 'Sabka Sath' was a secular and all-encompassing rhetoric but at least it was not so brazen and there was some moral wrapping. The communal agenda was packaged well in an attractive attire. With 'Batenga toh Katenge' that pretence is gone and now it is out in the open, and RSS too has endorsed it. But this is not surprising, as this is their true self. This is a reflection of what Golwalkar said long ago.Many of my left liberal friends, and also those who are close to RSS, have told me that RSS has changed a lot and it should not be viewed from the old prism; we should not quote from old books of RSS to analyse or assess the RSS of the present. I have always advocated that the success of the RSS lies in its being underestimated by its critics and its friends. It has always used deception techniques to camouflage its real intent and successfully hoodwink its adversaries. Its talk about Hindu Unity is basically the result of its hatred towards Islam. In private many of its leaders and supporters don't mind saying this and cite historical reasons for what they say and what they believe. It is for this reason that I found it difficult to believe, when a few years back RSS chief Mohan Bhagwat said in Delhi that "there can be no Hindutva without Muslims", that the RSS was changing. A very senior member of the BJP went so far as to say this to me that if Mohan Ji insists on this then he would sit on a dharna. Another member said, "if this is what we are supposed to believe today then why were we told the day we joined RSS, that Muslims are a threat to the country."Mohan Bhagwat did not stop with that statement. He went ahead and said "Our DNA is the same." He meant that DNA of Hindus and Muslims is same. When litigation about the Kashi Vishwanath temple in Varanasi and Krishna Janmabhoomi in Mathura gained momentum and courts ordered an enquiry to find out if temple was demolished to construct a mosque, then Bhagwat said "why search for Shivling in every mosque." In between there was news that he had met with one of the very respected Muslim leaders, Ashraf Madni. This was interpreted as an attempt to tell the Muslim community that RSS did not believe in 'othering Muslims' and doesn't treat Muslims as 'enemy of the country'. There was every reason to believe if RSS chief was saying this, then it had to be believed; a certain benefit of doubt had to be given. But I was sceptical.I argued with many friends that RSS was one organisation which functioned on the concept of 'Ek Chalak Anuvartitva' that is blindly follow your leader. The RSS chief is virtually a dictator in the organisation, his words are the final words, and anybody who defies him does so at their own peril. What baffled me was that despite Mohan Bhagwat's supposedly conciliatory approach towards Muslims of India, anti-Muslim rhetoric by leaders of RSS and it subsidiary organisations, did not stop. It was hinted to me that this was possible because Mohan Bhagwat had become too weak, he was reduced to being a titular head, and nobody listened to him because of the spectacular rise of Modi as a Hindutva mascot and his massive popularity within the Hindutva fold. I did not believe this theorisation. I found it a concoction of deception and real politics. Because RSS is not like any other organisation. The RSS chief is called 'Param Pujyaniya' in the Hindutva fold, and carries such a moral aura that he cannot be compared with chiefs of other organisations. Even Narendra Modi, despite being the Prime Minister, can't afford to defy the RSS chief in public. Therefore I was of the opinion that Mohan Bhagwat was deliberately speaking in two tongues, to annul bad press globally and for an image makeover. It was just a good PR exercise. Nothing more nothing less. If he was honest then after his articulation, anti-Muslim rhetoric should have stopped long ago which did not happen.RSS's Hindu Unity project received a serious jolt during 2024 general election. INDIA alliance led by Rahul Gandhi and its focus on caste census, has emerged as a major stumbling block for Hindu Unity. RSS believes that Hindu society could survive for thousands of years due to the caste structure but it is aware that caste is also the reason for division in Hindu society and finds caste-based reservation dangerous for Hindu Unity. But due to the electoral compulsions it does not air its anti-reservation views. In 2015 Bihar Assembly election, Mohan Bhagwat did say that reservation should be reviewed, which became a huge issue and was also the reason for defeat of the BJP. Since then it changed its position on reservation.

Bhagwat's Diatribe Reveals A Schism In The Hindutva Ranks

RSS is also aware that it cannot afford to be seen publicly opposing the caste census because the issue touches a chord with 80% of the population, and it has become an emotional issue for OBCs and Dalits. No wonder, RSS conceded that caste census should be done for welfare purpose but with a caveat that it should not be done for political reasons. In the general elections, Samajwadi Party experimented with PDA (Acronym of Picchada, Dalit and Alpsankhyak); it worked in UP and the BJP could not win more than 33 seats out of 80. The INDIA alliance narrative that BJP would change the Constitution also worked in this election. Dalits and OBCs were alarmed by the '400 Paar' slogan of the BJP. RSS knows that 'change the Constitution' narrative along with caste census and PDA-like experiment has the potential to weaken the Hindu Unity project and the 2024 elections were just a trailer.RSS had taken a great leap in the direction of Hindu consolidation vis a vis Muslim voters since Modi became the prime minister, and it can't afford to lose that momentum. 'Batenge toh Katenge' has been invented to counter threats of disintegration of BJP's Hindu vote in particular and attempts to weaken Hindu consolidation in general. RSS knows that up to a large extent it has neutralised the Muslim community but it is facing a new threat from within Hindu society. A large section of OBC and Dalit are not enamoured by the Hindu Unity efforts of RSS. Because they have learnt from the ten-year rule of the BJP at the centre and states that BJP takes their votes but does not give them proper representation in the power structure. They are used as fodder to win elections but real power still lies with the upper caste. This social group had also noticed that systematically, they are marginalised from university system and police and general administration. The upper castes still rule the roost, they dominate every sector of state apparatus despite being less than 20% in population .In this context, Dattatreya Hosabale endorsing Yogi Adityanath's slogan of 'Batenge toh Katenge' is a desperate act of the RSS which contradicts what was said by Mohan Bhagwat. This is out and out an anti-Muslim formulation. The utterances of BJP leaders like Yogi Adityanath, Hima nta Biswa Sarma, Giriraj Singh and others are spreading hatred in society, creating an atmosphere of fear. RSS should remember and never forget what Sardar Patel said in his letter to Golwalkar on September 11, 1948: "RSS did a service to the Hindu society. The objectionable part arose when they (RSS) burning with revenge, began attacking Mussalmans. All their speeches were full of communal poison ... as a final result of that poison, the country had to suffer the sacrifice of Gandhiji."

SC sets aside Allahabad HC's verdict declaring UP Madarsa Act unconstitutional

The Supreme Court on Tuesday set aside the Allahabad High Court's March judgement declaring the 2004 Uttar Prad esh Board of Madarsa Education Act unco nstitutional.While announcing the verdict, however, the apex court said that madarsas (Islamic seminaries) cannot grant degrees or higher education because doing so violates the rules under the University Grants Commission (UGC) Act.The Supreme Court also underlined the importance of the state's role in ensuring that the madarsas' educational standards are met with modern academic expectations."The legislative scheme for the Act is to standardise level of education being prescribed in the madrasas. The Madrasa Act does not interfere with the day-to-day working of the madrasas. It is to protect the rights of minority in the State of Uttar Pradesh and is consistent with positive obligation of the State which ensures the students to pass out and earn a decent living," ANI quoted SC's verdict.The plea was heard by a bench comprising Chief Justice of India (CJI) D Y Chandrachud and Justices J B Pardiwala and Manoj Misra. The bench had reserved the judgement on eight petitions, including the lead one filed by Anjum Kadari, against the high court verdict.'Fazil' and 'kamil' degrees by madarsas in conflict with UGC Act, says SCWhile declaring the UP Madarsa Act as constitutional, the bench held that the higher education and college degrees provided under the Madarsa Act are in violation of theUGC Actand called it unconstitutional, reported Live Law.In reference to 'Fazil' and 'Kamil' degrees in madarsas, the SC bench declared the higher education degrees provided by the Muslim educational institutions as unconstitutional.The decision will prevent the relocation of nearly 17 lakh madarsa students in the state after the High Court ordered their admission to the formal schooling system in March this year.Allahabad High Court's verdict on UP Madarsa ActThe Allahabad High Court had declared the UP Madarsa Act "unconstitutional" and violative of the principle of secularism on March 22. The court also directed the state government to shift madarsa students into the formal schoo ling system. However, on April 5, theSupreme Cour tstayed the HC verdict scra pping the Uttar Pradesh Board of Uttar Pradesh Bo ard of Ma darsa Education Act, 2004. While announcing the stay, CJI Chandra chud had observed that secularism means to "live and let live", reported PTI.CJI Chandrac hud had also noted that regulating madrasas was in the national interest as several hundred years of the nation's composite culture could not be wished away by creating silos for minorities, he had said.During the hearing of the case in March, the bench said, "You cannot wish away several hundred years of history of this nation like this. Suppose we uphold the high court order and the parents of the children still send them to madarsas, then it will just be a silos without any legislative intervention mainstreaming is the answer to ghettoisation."

'The country ought to be a melting pot of cultures': SC

The top court also noted that before scrapping the UP Madarsa Act, it is important to see through the broad sweep of the country, and the judiciary must preserve the nation's culture."Ultimately, we have to see it through the broad sweep of the country. Religious instructions are there not just for Muslims. It is there for Hindus, Sikhs,Christians, etc. The country ought to be a melting pot of cultures, civilisations, and religions. Let us preserve it that way. In fact, the answer to ghettoisation is to allow people to come to the mainstream and to allow them to come together. Otherwise, what we essentially would be doing is to keep them in silos," PTI quoted the CJI's remark.

Uddhav Thackeray's Sena Expels 5 Rebel Leaders For Not Withdrawing Nominations

Shiv Sena (UBT) chief Uddhav Thackeray on Tuesday expelled five rebel leaders for anti-party activities after they failed to withdraw nominations filed for the November 20 Maharashtra assembly elections.The leaders include Bhiwandi East MLA Rupesh Mhatre, Vishwas Nandekar, Chandrakant Ghugul, Sanjay Awari and Prasad Thackeray.From the Maha Vikas Aghadi - comprising Congress, Shiv Sena (UBT) and Sharad Pawar's NCP - 14 leaders had filed nominations, defying party command. Among those who withdrew their nominations by the Monday deadline was Congress' Mukhtar Shaikh, who withdrew from the Kasba Peth assembly constituency in Pune and announced his support to the party's official candidate Ravindra Dhangekar.Royal scion Madhurima Raje Chhatrapati's withdrawal as Congress candidate from Kolhapur North minutes before the deadline left the party without representation in one of its western Maharashtra strongholds. She was nominated in place of ex-corporator Rajesh Latkar after a party office was vandalised by those opposed to the latter.Among the seven Congress rebels that withdrew their nomination were Hemalata Patil from Nashik Central, Madhu Chavan from Byculla and Vishwanath Walvi from Nandurbar. Only two NCP(SP) rebels are in the fray.Among those to withdraw from the electoral race was Maratha quota activist Manoj Jarange, who has held on-and-off hunger strikes and protests to demand reservation for the community in education and jobs over the past year. Jarange said, "The Maratha community will decide on its own whom to defeat and whom to elect." The activist on Sunday announced he would support two candidates from Parvati and Daund in the state assembly polls, though he said their names will be disclosed later.

Former Canadian Sikh minister slams Justin Trudeau over Khalistan issue

Ottawa: Canadian Prime Min ister Justin Trudeau is "sociologically and politically" an "idiot" who has never truly understood that the vast majority of Sikhs are quite secular in their outlook and want nothing to do with Khalistan, according to a former Canadian minister.Ujjal Dosa njh, a Sikh himself and former federal cabinet minister under Prime Minister Paul Martin, in a column for Cana dian newspaper National Post on Sunday argued that Trudeau's approa ch has empowered Khalistani extre mists and created fear among moderate Sikhs.The 78-year-old former NDP premier of British Colum bia blamed Trudeau of being responsible for what the column describes as the Canadian Sikh population, the largest Sikh diaspora in the world, being "co-opted by the Khalistanis to the point where this obscure separatist movement has become a Canadian problem". Worried about safety of Indians in Canada, protect places of worship: India to Trudeau govt after temple attack"A silent majority of the Sikhs do not want to have anything to do with Khalistan. They just don't speak out because they're afraid of violence and violent repercussions," he asserted.Dosanjh said Trudeau "never really understood the vast majority of Sikhs are quite secular in their outlook, despite the fact that they go to the temple". "Khalistanis are not a majority, and the fact nobody speaks against them is out of fear," he said.Khalistani supporters control many of the temples in Canada. And it's Trudeau's fault, Dosanjh said, "that Canadians now equate Khalis tanis with Sikhs, as if we are all Khalistanis if we're Sikhs".Canada has replaced Pakistan, India will give a befitting reply: BJP Union Minister Bittu Recalling a debate with Trude au, when both of them were parliamentarians, Dosanjh said, "We were MPs from 2008 to 2011 together, and I had a long chat with him about identity and religion and all that, with all of these Khalistanis sitting around the table. And he agreed with them, rather than me." Against this background, he said, "Trudeau, sociologically and politically, is an idiot." The former minister asserted that the overwhelming majority of the nearly 800,000 Sikhs in Canada do not support the Khalistani movement."I'd say less than five per cent, less than five per cent," Dosanjh said.The relations between India and Canada came under severe strain following Prime Minister Trudeau's allegations in September last year of a "potential" involvement of Indian agents in Khalistan extremist Hardeep Singh Nijjar's killing.New Delhi rejected Trudeau's charges as "absurd".India has been maintaining that the main issue between the two countries is that of Canada giving space to pro-Khalistan elements operating from Canadian soil with impunity.Dosanjh said there are ways Trudeau could deescalate this tense relationship with India."It's just a matter of eating a bit of humble pie and saying, 'Look, let's start over again. India is a good friend.' That's all you do...That's how diplomacy works," he said.

Why should Canada take note of PM Modi's strong statement?

New Delhi: A day after Prime Minister Narendra Modi hauled the Trudeau government over coals for failure to rein in the pro-Khalistan extremists during the attack on Brampton temple, External Affairs Minister S Jaishankar has called out the ruling Canadian government for giving political space to extremist forces.While PM Modi has asked the Canadian government to ensure justice and uphold the rule of law, the Canadian government to the contrary has been instigating the extremists by making unsubstantiated allegations against India and that too from no less than the Prime Minister of Canada. Indian diplomats, like in Pakistan, have been put under surveillance and third-party muscle men are being used to make Indians cower down to brute force.It is not that Khalis tan extremist activity in Canada has been dormant in the past since the downing of Air India Flight 182 in 1985, the issue was only taken up forcefully by the Narendra Modi government since 2014. The Canadian government's response of defaming India reflects the angst of the Trudeau regime against India for taking up the issue of Khalistan extremists with facts and figures. The unsubstantiated allegations against India also suit Canadian politics across the board as the Khalistani extremists are a significant vote bank in a country where people are not that enthusiastic about voting. The Khalistan extremists vote en masse and have acquired the potential to swing votes for political power. It is for this very reason that the respo nse of the Canadian opposition to the Bram pton temple attack was at best muted and for the record.The radicalization of the Sikh youth and weaponization of the Khalistani extremists by the Trudeau regime in Canada may have electoral yield for the Liberal party but this will surely harm the country's interest in the near future as violent speech and action will be a legitimate tool for the activists. The instigation of extremists may also yield electoral dividends to the ruling Democrats across the Canadian border in the ongoing electoral cycle but extremism, as has been evident in the past, cannot be controlled once the genie is out.However, it will be in Canadian interest to take note of PM Modi's strong statement as the Indian leader has spoken after repeated provocations by his Canadian counterpart after the G-20 summit in New Delhi. The Indian leader normally does not make a direct statement and only does after detailed analysis and critical evaluation. If anyone has any doubts, they should ask Pakistan and China.PM Modi's statement also makes it evident that India expects matters with Canada to get worse till the Canadian general elections next October. Except from now on, India will hold Trudeau accountable for any Khalistan extremism directed against India.



ఆసీస్ సిరీస్‌తో ఎవరు ఉంటారో తేలిపోవడం ఖాయం: గావస్కర్

న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ కోల్పోయి ంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో వెనకబడి పోయింది.అప్పటివరకు అగ్రస్థానంలో ఉన్న టీమ్‌ఇండియా సిరీస్ ఓటమితో రెండుకు పడిపోయింది. ఈనెల మూడో వారం నుంచి ఆసీస్‌తో ఐదు టెస్టుల సిరీస్‌ను ఆడనుంది. ఇప్పటికే ఓటమి భారంతో ఉన్న భారత్‌కు మరో షాక్ ఇచ్చేందుకు ఆసీస్ అన్నివిధాలా సన్నద్ధమ వుతోంది. ఈ క్రమంలో క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఐదు టెస్టుల సిరీస్‌ను భారత్ 4-0తో గెలవడం కష్టమేనని పేర్కొన్న సన్నీ.. తాజాగా సీనియర్ల భవితవ్యంపైనా స్పందిం చాడు. ఈ సిరీస్‌తో వారి భవిష్యత్తు తేలిపోతుందని వ్యాఖ్యాని ంచా డు."ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్‌ను గెలవడంపైనే దృష్టి సారిం చాలని గతంలోనే చెప్పా. అది ఎలా అనేది పక్కన పెట్టేయాలి. ఫస్ట్ సిరీస్ నెగ్గాలి. ఆ తర్వాతనే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌పై ఆలోచిం చాలని న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ ఓటమి అనంతరం భారత్‌కు సూచించా. మొన్నటివరకు అత్యంత బలంగా ఉందనిపించిన టీమ్‌ఇం డియాకు ఇప్పుడు కఠిన సవాల్ ఎదురుకానుంది. గత కొన్నేళ్లుగా అదరగొడుతూ వచ్చిన సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇటీవల తమ స్థాయి ప్రదర్శన చేయలేదు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియాను ఓడించిన భారత్.. స్వదేశంలో కివీస్ చేతిలో పరాజయం చవిచూ స్తుందని ఎవరూ ఊహించలేదు. ఈ సీనియర్లు కూడా భారీగా పరుగులు చేయడంలో విఫలమమయ్యారు. అందుకే, ఆసీస్‌తో టెస్టు సిరీస్ వీరి భవిష్యత్తును నిర్ణయిస్తుంది. స్వదేశంలో స్పిన్నర్లనే ఎదుర్కో వడంలో తెగ ఇబ్బందిపడ్డారు. అలాంటిది ఆస్ట్రేలియా గడ్డపై పేస్‌కు ఎదురొడ్డి నిలవాలంటే మాటలు కాదు. తమ సత్తాను నిరూపించుకొని కొనసాగు తారా? లేదా? అనేది చూడాలి" అని గావస్కర్ వ్యాఖ్యానించాడు.

అశ్విన్‌తోపాటు సుందర్‌కూ ఛాన్స్ ఇవ్వాలి: కుంబ్లే

ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్‌లో తుది జట్టులో కేవలం ఒకరిద్దరు స్పిన్నర్లకు మాత్రమే అవకాశం ఉండొచ్చు. అందులోనూ సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు స్థానం ఖాయం. అయితే, అశ్విన్‌తోపాటు వాషి ంగ్టన్ సుందర్‌కూ అవకాశం ఇవ్వాలని అనిల్ కుంబ్లే సూచిం చాడు. "అశ్విన్ తప్పకుండా టాప్ -5 బౌలర్ల జాబితాలో ఉంటాడు. అయితే, వాషింగ్టన్ సుందర్ కూడా గతంలో ఆసీస్ పర్యటనలో నాణ్య మైన ప్రదర్శన చేశాడు. కానీ, అశ్విన్‌ను ఆసీస్ బ్యాటర్లు ఇష్టపడరు. తమను బాగా ఇబ్బందిపెడతాడని భావిస్తారు. కాబట్టి, తుది జట్టులో వారిద్దరిలో ఎవరు ఉంటే బాగుంటుందని ఆసీస్ బ్యాటర్లను అడిగితే తప్పకుండా సుందర్ వైపే మొగ్గు చూపిస్తారు" అని కుంబ్లే వెల్లడించాడు.

పారిస్ ఒలింపిక్స్ గోల్డ్ మెడల్ విజేత ఇమానె ఖెలిఫ్ ఆమె కాదు.. అతడు!

ఇటీవల జరిగిన పారిస్ ఒలిం పిక్స్ పోటీల్లో తీవ్ర చర్చనీ యాం శమైన అల్జీరియా బాక్సర్ ఇమానె ఖెలిఫ్‌నకు సంబంధించి షాకింగ్ విష యాలు బయట కొచ్చాయి. ఖెలిఫ్ లింగ గుర్తిం పునకు సంబ ంధించి మెడికల్ రిపోర్ట్ లీక్ అయింది. ఫ్రెంచ్ జర్నలిస్ట్ జాఫ్ఫర్ ఎయిట్ ఔడియా ప్రకారం.. ఖెలిఫ్ శరీరంలో అంతర్గంతగా వృషణాలు, ఎక్స్‌వై క్రోమోజోములు ఉన్నట్లు తేలింది. ఇది 5 ఆల్ఫా రిడక్టేజ్ ఇన్‌సఫిసియెన్సీ అనే రుగ్మతను సూచిస్తుంది. పారిస్‌లోని క్రెమ్లిన్ బికెట్రే ఆసుపత్రి, అల్జీరియాకు చెందిన మొహమ్మద్ లామినే ఆసుపత్రికి సంబంధించిన వైద్య నిపుణులు ఇమానెకు సంబంధించి 2023 జూన్‌లో ఓ నివేదిక రూపొందించారు. ఇమానెలో అంతర్గతంగా వృషణాలు ఉన్నాయని, గర్భసంచి లేదని ఈ నివేదిక చెబుతోంది. ఇక ఎంఆర్ఐ స్కానింగ్‌లో ఇతర జననాంగాలు సైతం ఉన్నట్లు ఉంది. దీంతో ఇమానె మహిళ కాదని, పురుషుడని నిర్ధరణ అయినట్లు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.ఆగస్టులో జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లో ఇటలీకి చెందిన బాక్సర్‌ను 66 కేజీల ప్రిక్వార్టర్స్‌లో 46 సెకన్లలోనే ఇమానె ఓడించింది. ఇమానె పంచ్‌లకు ప్రత్యర్థి బాక్సర్ ఒక్కపెట్టున ఏడ్చింది. దీంతో ఒక్కసారిగా ప్రపంచం దృష్టి ఇమానెపై పడింది. ఆమెలో పురుష లక్షణాలు ఉన్నాయని పలు దేశాలకు ప్రతినిధులు విమర్శలకు దిగారు. ఈ పోటీల్లోకి ఎలా అనుమతించారని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీపై విరుచుకు పడ్డారు. 2023లో దిల్లీలో జరిగిన వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్‌లో తొలుత లింగవివాదం తలెత్తింది. ఇమానెను ఆట నుంచి మినహాయిస్తున్నట్లు ఇంటర్నేషనల్ బాక్సింగ్ అసోసియేషన్ వెల్లడించింది. అయితే ఐఓసీ మాత్రం ఇటీవల పారిస్ ఒలింపిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పించింది. దీంతో ఫైనల్‌లో చైనా క్రీడాకారిణి యాంగ్ లియూను ఓడించి బంగారు పతకాన్ని అందుకుంది.ఇమానెకు సంబంధించి వైద్య నివేదిక లీక్ కావడం, ఆమె మహిళ కాదని, పురుషుడని తేలిందని సోషల్ మీడియాలో ట్రోలింగ్ మొదలైంది. ఇమానెపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని ఓ యూజర్ పేర్కొన్నాడు. తనకు వచ్చిన గోల్ మెడల్‌ను వెనక్కి తీసుకోవాలని మరో నెటిజన్ పేర్కొన్నాడు.

బాలీవుడ్ స్టార్ ప్లేస్‌లో 'సలార్' స్టార్..!

మేఘనా గుల్జార్ రూపొందిస్తున్న 'దైరా' సినిమా హిందీ సినిమా ప్రేక్షకుల్లోనే కాకుండా సినీ వర్గాల్లోనూ ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో మొదట ఆయుష్మాన్ ఖురానా అనుకోవడం జరిగింది. కానీ డేట్ల ఇష్యూ రావడంతో పాటు ఇతర కారణాల వల్ల దైరా నుంచి ఆయుష్మాన్ ఖురానా తప్పుకోవడం జరిగింది. ఆయుష్మాన్ ఖురానా తప్పుకోవడంతో ప్రాజెక్ట్ ఆగిపోయిందనే ప్రచారం జరిగింది. కానీ వెంటనే బాలీవుడ్ మరో యంగ్ సక్సెస్ స్టార్ సిద్దార్థ్ మల్హోత్రా హీరోగా ఈ సినిమా రూపొందబోతుందనే వార్తలు వచ్చాయి. ఆయన సైతం సినిమాకు ఓకే చెప్పాడని, కానీ డేట్లు వెంటనే ఇవ్వలేనని చెప్పడం జరిగిందట. ఆయుష్మాన్, సిద్దార్థ్ లు దైరా నుంచి తప్పుకోవడంతో ఇప్పుడు మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఎంట్రీ ఇవ్వబోతున్నారు.మలయాళంతో పాటు పాన్ ఇండియా స్థాయిలో పృథ్వీరాజ్ సుకుమారన్ కి మంచి పేరు ఉంది. హిందీలో ఇప్పటికే పలు సినిమాల్లో నటించడం ద్వారా గుర్తింపు దక్కించుకున్న పృథ్వీరాజ్‌తో ఈ సినిమాను చేయాలని మేఘనా గుల్జార్ నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. ఈ సినిమాలో పృథ్వీరాజ్ కి జోడీగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్ నటిస్తున్నారు. పోలీస్ ఆఫీసర్‌గా లీడ్ రోల్‌ను పృథ్వీరాజ్ ఈ సినిమాలో పోషించబోతున్నారు. బాలీవుడ్‌తో పాటు ఈ సినిమాను పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల చేసే విధంగా గుల్జార్ ఈ సినిమాను రూపొందించనున్నట్లుగా తెలుస్తోంది.బాలీవుడ్ కి చెందిన ఇద్దరు స్టార్స్ తప్పుకోవడంతో వారి స్థానంలో 'దైరా' సినిమాలో ఛాన్స్ దక్కించుకున్న పృథ్వీరాజ్ కచ్చితంగా సినిమాకు, తాను పోషించే పాత్రకు న్యాయం చేస్తాడనే నమ్మకంను ప్రతి ఒక్కరు వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఆయన నుంచి వచ్చిన ఆడు జీవితం ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో తెల్సిందే. ఆ సినిమా కోసం పృథ్వీరాజ్ సుకుమారన్ పదుల కేజీల బరువును తగ్గడం ద్వారా చాలా సన్నగా మారారు. సినిమా విడుదల తర్వాత గ్యాప్ తీసుకుని తన యధావిధి రూపంకు వచ్చారు.ప్రభాస్, ప్రశాంత్ నీల్ కాంబోలో వచ్చిన సలార్‌లో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటించి మెప్పించాడు. సలార్ 2 లో పృథ్వీరాజ్ పాత్ర మరింత ప్రధానంగా ఉంటుందని, యాక్షన్ సన్నివేశాలు హైలైట్‌గా ఉంటాయనే ప్రచారం జరుగుతోంది. మొత్తానికి పృథ్వీరాజ్ మరోసారి పాన్ ఇండియా రేంజ్‌లో సలార్ 2 తో అలరించే అవకాశాలు ఉన్నాయి. సలార్ 2 తో పాటు హిందీలో నటిస్తున్న దైరా సినిమాతోనూ పృథ్వీరాజ్ మెప్పిస్తాడని ఆయన ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు. ఒక వైపు నటుడిగా వరుస సినిమాలు చేస్తూ మరో వైపు దర్శకత్వంలోనూ సినిమాలు చేస్తున్నాడు. ఇప్పటి వరకు పృథ్వీరాజ్ దర్శకత్వంలో వచ్చిన పలు సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కనుక త్వరలో ఆయన దర్శకత్వంలో మరో సినిమా సైతం వచ్చే అవకాశాలు ఉన్నాయి.

పూజా హెగ్డే.. మొత్తానికి ఓ పట్టు దొరికింది!

సౌత్ లో స్టార్ హీరోయిన్ గా ఇమేజ్ సొంతం చేసుకున్న పూజా హెగ్డే ఇటీవల కాస్త వరుస ఫ్లాప్స్ తో స్పీడ్ తగ్గించింది. 'ఒక లైలా కోసం' సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అమ్మడు 'దువ్వాడ జగన్నాథమ్' సినిమాతో కమర్షియల్ బ్రేక్ అందుకుంది. అక్కడి నుంచి వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం లేకుండా వరుసగా సినిమాలు చేసింది. అలాగే సక్సెస్ లు కూడా సొంతం చేసుకుంది. స్టార్ హీరోలకి ఫస్ట్ ఛాయస్ గా పూజా హెగ్డే మారిపోయింది.2021లో 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచలర్' వరకు ఆమెని ఆపేవారే లేరు. అయితే తరువాత పూజా హెగ్డే కెరియర్ లో డౌన్ ఫాల్ స్టార్ట్ అయ్యింది. పూజా హెగ్డే మొదటి సినిమాని తమిళంలోనే చేసింది. జీవాకి జోడిగా 'ముగన్ మూడి' సినిమాలో నటించింది. మరల 10 ఏళ్ల తర్వాత 2022లో 'బీస్ట్' చిత్రంలో దళపతి విజయ్ కి జోడీగా తమిళంలో ఆమె రెండో సినిమా చేసింది. ఈ మూవీ ఏవరేజ్ టాక్ సొంతం చేసుకుంది.దానికంటే ముందుగా తెలుగులో డార్లింగ్ ప్రభాస్ కి జోడీగా పాన్ ఇండియా మూవీ 'రాధేశ్యామ్' తో కెరియర్ లోనే బిగ్గెస్ట్ డిజాస్టర్ సొంతం చేసుకుంది. తరువాత వచ్చిన 'ఆచార్య' డిజాస్టర్ అయ్యింది. హిందీలో రణవీర్ సింగ్ కి జోడీగా చేసిన 'సర్కస్', అలాగే సల్మాన్ కి జోడీగా చేసిన 'కిసికా భాయ్ కిసీకి జాన్' సినిమాలు కూడా కూడా డిజాస్టర్ అయ్యాయి.ఈ సినిమాలతో ఆమె కెరియర్ కూడా ఒక్కసారిగా క్రిందికి పడిపోయింది. 2024లో పూజా హెగ్డే నుంచి ఒక్క సినిమా కూడా థియేటర్స్ లోకి రాలేదు. 'రాధేశ్యామ్' తో పాన్ ఇండియా స్టార్ ని అయిపోతానని అనుకున్న పూజా హెగ్డేని ఆ మూవీ కోలుకోలేని దెబ్బ దెబ్బ తీసింది. ఇక పూజా హెగ్డే కెరియర్ అయిపోయినట్లే అని అందరూ భావించారు. అనూహ్యంగా ఆమెకి కోలీవుడ్ ఇండస్ట్రీ భరోసా ఇచ్చింది.సూర్య హీరోగా తెరకెక్కే సినిమాలో హీరోయిన్ గా అవకాశం సొంతంచేసుకుంది. ఇళయదళపతి విజయ్ 69వ మూవీలో కూడా పూజా హెగ్డే హీరోయిన్ గా కన్ఫర్మ్ అయ్యింది. అలాగే హిందీలో షాహిద్ కపూర్ కి జోడీగా 'దేవ' చిత్రంలో పూజా హెగ్డే నటిస్తోంది. ఈ మూడు సినిమాలతో పాటు మరో రెండు తమిళ సినిమాలకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా చర్చలు జరుపుతోంది. ఇక మరల తన కెరియర్ ట్రాక్ లో పడుతుందని ఈ బ్యూటీ బలంగా నమ్ముతోంది. ఎక్కువగా విజయ్ ఆఖరి సినిమాతో బౌన్స్ బ్యాక్ అయ్యేలా ప్లాన్ చేస్తోంది. మొత్తానికి గ్యాప్ రాకుండా కాస్త పట్టు సాధించింది. మరి ఈ లైనప్ అమ్మడికి ఎలాంటి క్రేజ్ ను తెస్తుందో చూడాలి.

రవితేజ 'ఆవేశం'.. ఎవరి కోసం?

మాస్ మహారాజ్ రవితేజ ప్రస్తుతం భాను భోగవరపు దర్శకత్వంలో మూవీ చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. భాను భోగవరపుకి దర్శకుడిగా ఇదే మొదటి చిత్రం. రైటర్ గా సక్సెస్ అయిన అతనికి రవితేజ దర్శకుడిగా ప్రమోషన్ ఇచ్చారు. ఈ యంగ్ డైరెక్టర్ కూడా అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైన్మెంట్ తో రవితేజకి మంచి హిట్ ఇవ్వాలనే కసితో పనిచేస్తున్నాడు. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది.ఇదిలా ఉంటే రవితేజతో సినిమాలు చేయడం కోసం చాలా మంది దర్శకులు వెయిటింగ్ లో ఉన్నారు. ఇదిలా ఉంటే రవితేజ ఇప్పుడు మలయాళీ హిట్ మూవీ 'ఆవేశం' రీమేక్ రైట్స్ కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. రవితేజ కూడా ప్రొడక్షన్ హౌస్ ఏర్పాటు చేసి సినిమాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. తన ప్రొడక్షన్ లోనే 'ఆవేశం' రీమేక్ చేయడానికి రైట్స్ ని సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది.మలయాళంలో ఫాహద్ ఫాజిల్ హీరోగా వచ్చిన ఈ మూవీ 100 కోట్లకి పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఓటీటీలో కూడా ఈ సినిమాకి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫాహద్ ఫాజిల్ ఈ చిత్రంలో గ్యాంగ్ స్టార్ క్యారెక్టర్ లో నటించి మెప్పించాడు. ఆయన క్యారెక్టరైజేషన్ లో డిఫరెంట్ షేడ్స్ ఉంటాయి. ఎంటర్టైన్మెంట్ కూడా ఈ చిత్రంలో ఫుల్ గా ఉంటుంది. అయితే ఈ సినిమా తెలుగు వెర్షన్ రిలీజ్ చేయలేదు.మూవీని తెలుగులో రీమేక్ చేయడానికి చాలా మంది ప్రొడ్యూసర్స్ ఆసక్తి చూపించారంట. అయితే ఫైనల్ గా రవితేజ చేతికి ఆ ప్రాజెక్ట్ వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ సినిమాలో ఫాహద్ ఫాజిల్ క్యారెక్టర్ లో రవితేజ నటిస్తాడా లేదంటే వేరొక యంగ్ హీరోతో ఈ చిత్రాన్ని నిర్మిస్తాడా అనేది తెలియాల్సి ఉంది. త్వరలో ఈ సినిమాపై పూర్తిస్థాయిలో క్లారిటీ వచ్చే అవకాశం ఉందని అనుకుంటున్నారు.ఒక వేళ యంగ్ హీరో అయితే ఎవరికి ఈ మూవీ సెట్ అవుతుందనే దానిపై సోషల్ మీడియాలో చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉంటే మాస్ మహారాజ్ రవితేజకి చివరిగా 'ధమాకా' తో సక్సెస్ వచ్చింది. దాని తర్వాత సోలోగా ఒక్క హిట్ కూడా రాలేదు. భాను భోగవరపు దర్శకత్వంలో చేస్తోన్న సినిమాపై రవితేజ హెూప్స్ పెట్టుకున్నాడు. ఆవేశం సినిమాకి కూడా కాస్తా తన స్టైల్ ఎనర్జీ జోడించి తానే హీరోగా చేస్తాడేమో అనేది కూడా తెలియాల్సి ఉంది.

'లక్కీ భాస్కర్', 'క', 'అమరన్'.. సోలోగా వచ్చి ఉంటే?

దీపావళికి థియేటర్లలోకి వచ్చిన నాలుగు సినిమాలలో మూడు చిత్రాలు మంచి విజయం సాధించాయి. 'లక్కీ భాస్కర్', 'క', 'అమరన్' చిత్రాలు పాజిటివ్ టాక్ తెచ్చుకుని బాక్సాఫీస్ వద్ద డీసెంట్ ఓపెనింగ్ కలెక్షన్స్ రాబట్టాయి. ఫస్ట్ వీకెండ్ కే సూపర్ హిట్ దశను క్రాస్ చేసి, బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతున్నాయి. సోమవారం ఆక్యుపెన్సీ చూస్తుంటే రెండో వారంలోనూ ఈ సినిమాల జోరు ఇలానే కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇటీవల కాలంలో ఒకే సీజన్ లో రిలీజైన ఏ మూడు సినిమాలకు కూడా యునానిమస్ గా పాజిటివ్ మౌత్ టాక్ రావడం అనేది జరగలేదు. అందరూ పాజిటివ్ రివ్యూలు ఇచ్చిన సందర్భం కూడా లేదు. కానీ 'లక్కీ భాస్కర్', 'క', 'అమరన్' చిత్రాల విషయంలో అలా జరిగింది. ఈ మూడిటికీ దాదాపు అంతా 3/5 రేటింగ్స్ ఇచ్చారు. కంటెంట్ ఉన్న సినిమాలని మెచ్చుకున్నారు. దీనికి తగ్గట్టుగానే ప్రేక్షకాదరణ లభిస్తోంది. సోషల్ మీడియాలో ఈ సినిమాలపై అస్సలు నెగిటివిటీ కనిపించలేదు.శివకార్తికేయన్, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా "అమరన్". కమల్ హాసన్ నిర్మించిన ఈ ఆర్మీ బ్యాక్ డ్రాప్ సినిమా ఐదు రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా రూ. 150 కోట్ల గ్రాస్ రాబట్టినట్లుగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఓవర్ సీస్ లో ఇప్పటికే మిలియన్ డాలర్ క్లబ్ లో చేరిపోయిన్నది. దేశ భక్తి కంటెంట్, సాయి పల్లవి నటన ప్లస్ అవ్వడంతో తెలుగులోనూ ఈ సినిమా ఆడియన్స్ కు ఫస్ట్ ఛాయిస్ గా మారింది. అందుకే వసూళ్ల పరంగా మిగతా రెండు చిత్రాల కంటే కాస్త ముందుంది.టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం స్వీయ నిర్మాణంలో రూపొందిన మిస్టిక్ సస్పెన్స్ థ్రిల్లర్ "క". ఈ సినిమా రోజు రోజుకూ వసూళ్లు పెంచుకుంటూ పోయింది. 4 రోజుల్లోనే రూ. 26.52 కోట్ల కలెక్షన్లు సాధించింది. ఓవర్ సీస్ లోనూ 655%ఖ% డాలర్లు రాబట్టింది. ఆల్రెడీ అన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ మార్క్ క్రాస్ చేసి, ప్రాఫిట్ జోన్ లోకి ఎంటర్ అయింది. మరోవైపు దుల్కర్ సల్మాన్ నటించిన 'లక్కీ భాస్కర్' మూవీ వరల్డ్ వైడ్ గా 5 రోజుల్లో 61.4 కోట్లు కలెక్ట్ చేసినట్లుగా మేకర్స్ ప్రకటించారు. ఇది యూఎస్ లో 700%ఖ% డాలర్లు వసూలు చేసింది.ఇలా దీపావళికి బాక్సాఫీస్ కళకళ లాడుతోంది. కాకపోతే వీటికి డే బై డే మంచి వసూళ్లు వస్తున్నాయి కానీ, ఒకేసారి సెన్సేషనల్ ఫిగర్స్ ఏమీ రావడం లేదు. దీనికి కారణం మంచి కంటెంట్ ఉన్న చిత్రాలు ఒకేసారి రావడమే అని తెలుస్తోంది. మూడు సినిమాలూ బాగుండటంతో, కలెక్షన్స్ షేర్ చేసుకోవాల్సి వచ్చిందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మూడు చిత్రాలు ఒకేసారి కాకుండా, వారానికి ఒకటి చొప్పున వచ్చి ఉంటే పరిస్థితి వేరేలా ఉండేదని అంటున్నారు. ఎలాంటి పోటీ లేకుండా సోలోగా రిలీజ్ అయ్యుంటే బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించేవని భావిస్తున్నారు.ఏదేమైనా ఏ సినిమా ఎంత కలెక్ట్ చేస్తుంది? ఏది విన్నర్ గా నిలుస్తుంది? అనేది పక్కన పెడితే.. దీపావళికి వచ్చిన 'అమరన్', 'క', 'లక్కీ భాస్కర్' చిత్రాలు బాక్సాఫీస్ కు ఊపిరి పోశాయని చెప్పాలి. వీక్ డేస్ లోనూ మంచి ఆక్యుపెన్సీతో స్ట్రాంగ్ గా కనిపిస్తున్నాయి. బుక్ మై షోలో మూడింటికీ అడ్వాన్స్ బుకింగ్స్ బాగున్నాయి. కాబట్టి నెమ్మదిగా అయినా సరే వారాంతానికి ఈ మూడు చిత్రాలు బ్లాక్ బస్టర్ స్టేటస్ అందుకోవడం ఖాయమని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM